



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం, నవంబర్ 25, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


# 9 రోజుల వేడుక

## డిసెంబరు 1 నుంచి 9 వరకు రాష్ట్రమంతా ప్రజాపాలన విజయోత్సవాలు



- ఏడాది పాలన సందర్భంగా సర్కారు సంబరాలు
- పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు
- పెద్దపల్లిలో యువతతో సీఎం రేవంత్‌రెడ్డి సభ
- గ్రూప్-4 అభ్యర్థులకు నియామక పత్రాలు
- 26 నియోజకవర్గాల్లో గురుకులాలకు శ్రీకారం
- గోషామహల్లో ఉస్మానియా ఆస్పత్రికి భూమిపూజ
- కేబీఆర్ పార్కు చుట్టూ కూడళ్ల అభివృద్ధికీ..
- దామరచర్లలో విద్యుత్తు కేంద్రం ప్రారంభం

హైదరాబాద్, నవంబరు 24 : రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు కొలువుదీరి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా తొమ్మిది రోజుల పాటు ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. తెలంగాణ వ్యాప్తంగా డిసెంబరు 1 నుంచి 9 వరకు ఘనంగా వేడుకలను నిర్వహించేందుకు సన్నద్ధమవుతోంది. ఉత్స వాల్లో భాగంగా కీలకమైన పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకు స్థాపనలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. 9 రోజుల పాటు జరిగే సంబ రాల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే కీలక భూమికగా ఉండేలా కార్యాచరణను రూపొందిస్తోంది. ఈ మేరకు శాఖలవారీగా ఒకటో తేదీ నుంచి వరుసగా నిర్వహించే కార్యక్రమాల ప్రణాళికను అధికారులు (మిగతా 2వ పేజీలో)



# 29న దీక్షా దివస్: కేటీఆర్

హైదరాబాద్, నవంబరు 24 : తెలంగాణ ఉద్యమ సందర్భంలో కేసీఆర్ చేపట్టిన దీక్షను స్ఫూర్తిగా తీసుకుని.. కాంగ్రెస్ కబంధ హస్తాల నుంచి తెలంగాణకు విముక్తి కల్పించడానికి మరో సంకల్ప దీక్ష చేపట్టాల్సిన అవసరం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ నెల 29న బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టనున్న దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ నేతలకు పిలుపునిచ్చారు. 33 జిల్లా కేంద్రాల్లోని పార్టీ కార్యాలయాల్లో 29న దీక్షా దివ్‌సను నిర్వహించేందుకు ఇన్‌చార్జ్‌లను నియమించినట్లు తెలిపారు. ఇందుకోసం 26న సన్నాహక సమావేశాలు, 29న నిమ్స్‌లో అన్నదాన కార్యక్రమం చేపడతామన్నారు. కేసీఆర్ దీక్ష విరమించిన డిసెంబరు 9న మేడ్చల్‌లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని చెప్పారు. దీక్షా దివస్ కార్యక్రమానికి మాజీ సీఎం కేసీఆర్ హాజరుకారని, ఆయనకు కృతజ్ఞతలు తెలిపేందుకే ఈ కార్యక్రమాలని కేటీఆర్ వెల్లడించారు. రేవంత్‌రెడ్డిది నోరైతే నిజాలు వస్తాయని.. మూసీ అయితే మాయమాటలే వస్తాయని కేటీఆర్ ఎక్స్ వేదికగా విమర్శించారు.



## 3న కృష్ణా బోర్డు భేటీ

::: 24 కీలక అంశాలపై చర్చ



## నేడు కొలువుదీరనున్న 'మహా' సర్కారు?

సీఎం ఎవరనేదానిపై సస్పెన్స్..
ఇద్దరికి ఉప ముఖ్యమంత్రి పదవి

మంత్రులుగా తొలుత ఏడుగురే!..
కూటమిలో పదవుల పంపిణీ

బీజేపీకి 22-24,
సేనకు 10-12.. అజిత్ వర్గానికి 8-10!

# ధర్మబద్ధమైన విజ్ఞానం కావాలి

## ధర్మంతోనే అస్తిత్వం ఏకత్వ భావన అవసరం.. ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భాగవత్

### కొన్ని శక్తులు అభివృద్ధిని చూసితట్టుకోలేక పోతున్నాయి: కిషన్‌రెడ్డి

### ముగిసిన లోక్‌మంథన్ భాగ్యనగర్



హైదరాబాద్, నవంబరు 24 : సమాజానికి ధర్మబద్ధమైన విజ్ఞానం ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆరెస్సెస్ సర్‌సంఘచాలక్ మోహన్ భాగవత్ అన్నారు. భారతదేశంలో ధర్మం విజ్ఞానభరితమైందని, మరి విజ్ఞానం ధర్మసమ్మతమా, కాదా అని ఆలోచించాలని సూచించారు. ఆదివారం శిల్పకళా వేదికలో 'లోక్‌మంథన్ భాగ్యనగర్ 2024' ముగింపు కార్యక్రమంలో భాగవత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకం, సృష్టి, ధర్మం సనాతనమని, ఇవి కలిసే నడుస్తాయని, ప్రళయం వరకు ఉంటాయన్నారు. ఇవి కలిసి ఉంటేనే అస్తిత్వం కొనసాగుతుందన్నారు. ఏకత్వ భావన వుంటే అంతా మనదేనన్న భావన వస్తుందని చెప్పారు. మనం ధర్మం పేరుతో చాలా అధర్మాలు చేశామని, స్వార్థం పెరిగిపోయిందని, అందుకే దుర్బలులుగా మారిపోయామన్నారు. మనం సమాజాన్ని మనం సరిచేసే ప్రక్రియ కొనసాగకపోవడం వల్లే సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని తెలిపారు. శాస్త్రవేత్తలు ఇప్పటి వరకు కణాలు, జడత్వమని మాట్లాడారని, ఇప్పుడు చైతన్యమని అంటున్నారని భాగవత్ పేర్కొన్నారు. కానీ చైతన్యం అన్న అనుభూతి భారతీయుల వద్ద ఎప్పటి నుంచో ఉందని చెప్పారు. దీన్ని మరిచిపోయామని, ఈ విస్మృతి నుంచి బయటపడాలని సూచించారు. అడవుల్లో ఉండే వనవాసీలు వాటికి ధర్మకర్తలని, వాటిని సంరక్షిస్తారని, ధర్మంగా వ్యవహరిస్తారని కొనియాడారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ మనదేశంలో వనవాసీల పట్ల పురాతనకాలం నుంచీ వివక్ష లేదన్నారు. తమిళనాడులో కొన్ని సుబ్రహ్మణ్యస్వామి క్షేత్రాల్లో వనవాసీలు భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తారని చెప్పారు. వనవాసీ, గ్రామవాసీ, నగరవాసీ అని అంటున్నా, మన మనసుల్లో మాత్రం

(మిగతా 2వ పేజీలో)



# 21.73 ఎల్ఎంటీల ధాన్యం కొనుగోలు

### మంత్రి ఉత్తమ్ వెల్లడి

### రైతులకు రూ.2,760.22 కోట్లు చెల్లింపు

### రైతులుతొందరపడి దళారులకు అమ్ముకోవద్దు


నల్లగొండ: గత సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 20.6 లక్షల మెట్రిక్ టన్నుల (ఎల్ఎంటీ) ధాన్యం కొనుగోలు చేయగా, ఈ వానాకాలం సీజన్‌కు సంబంధించి ఇప్పటికే 21.73 ఎల్ఎంటీల ధాన్యం కొనుగోలు చేసినట్లు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ధాన్యం కొనుగోళ్లు వేగంగా జరుగుతున్నాయని

(మిగతా 2వ పేజీలో)



# వైజాగ్ కాలనీ ప్రభుత్వ భూములపై కోర్టు తీర్పు

- ప్రభుత్వ భూమిగా తేల్చి చెప్పేసిన లోకాయుక్త కోర్టు
- ఇప్పటికైనా అక్రమ లేఔట్లను అక్రమ నిర్మాణాలను అధికారులు అడ్డుకుంటారా
- ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటారా
- కమిషన్ల కోసం కక్కుర్తి పడి ప్రభుత్వ భూమి ని వదిలేస్తారా?






## అధికారులు కమిషన్ల కోసం పనిచేస్తారా? ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంటారా?

**నేరేడు గోమ్ము నవంబర్ 24 వార్త మిర్రర్**

అక్రమ లేఔట్లకు అధికారులు చర్యలు తీసుకోకుండా అలసత్వం వహించి రాజకీయ నేతలకు తలోగ్గి అక్రమ లేఅవుట్లపై చర్యలు తీసుకొని అధికారుల పనితీరుకు నిరసనగా ప్రభుత్వ భూమిని దాయాదుల చేతిలో వెళ్లకుండా కాపాడాలన్న సదుద్దేశంతో రాజకీయాలకు అతీతంగా లోకాయుక్త కోర్టును ఆశ్రయించి గత సంవత్సరం కాలంగా అలుపెరగని పోరాటం చేస్తూ ప్రభుత్వ భూమి ప్రభుత్వానికి చెందాలనీ ఉద్దేశంతో ముందుకు వెళుతూ క్రమంలో లోకాయుక్త కోర్టులో అనుకూలంగా తీర్పు రావడంతో మరోసారి అధికారుల గుండెల్లో గుబులు మొదలైంది.. నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం నేరేడు గొమ్మూ మండలంలోని తెలంగాణ అరకులాగా పర్యాటకులతో అభివృద్ధి చెందుతున్న కృష్ణా నది పరివాహక ప్రాంతమే వైజాగ్ కాలనీ.. ఈ వైజాగ్ కాలనీ లో నిత్యం పర్యాటకులతో కృష్ణానది పరివాహక ప్రాంతం కొండల నడుమ అత్యంత రమ్యంగా ఉండటంతో సుదూర ప్రాంతాల నుండి పర్యాటకులు వచ్చి వెళ్తూ ఉంటారు. వైజాగ్ కాలనీ గ్రామం నది పరివాహక ప్రాంతం అయినప్పటికీ ప్రాంతాల్లోని భూములన్ని దాదాపుగా ప్రభుత్వ భూములు అయినప్పటికీ గత ప్రభుత్వ హయాంలో గ్రామ సర్పంచ్ గా పనిచేసిన వ్యక్తి కొందరి రాజకీయ నాయకుల అండదండలతో గ్రామంలోని 134,139,140 గల సర్వే నంబర్లు లో రెండు ఎకరాల నాగార్జున పరివాహక ప్రాంతమైన ప్రభుత్వ భూమిని గ్రామ సర్పంచ్ రియల్టర్లతో కలిసి ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆక్రమించుకొని ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నిబంధనలు పాటించకుండా అక్రమంగా లేఅవుట్ వేసి గ్రామంలోని అమాయక ప్రజలకు సుమారుగా 4 లక్షల 50 వేల రూపాయలకు ప్లాటును ప్రజల అమ్మి సొమ్ము చేసుకున్నారు. ఈ విషయమై గత సంవత్సరం వార్త మిర్రర్ తెలుగు దినపత్రికలో వరుస కథనాలతో ప్రభుత్వ భూమిని కాపాడాలంటూ ప్రచురించిన కథనాలపై మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణయ్య గత సంవత్సరం ఫిబ్రవరి 23న లోకాయుక్త కోర్టును ఆశ్రయించగా ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని గత సంవత్సర కాలంగా అలుపెరుగని పోరాటం చేస్తూ రాజకీయ ఒత్తిళ్లకు తలగకుండా ప్రభుత్వపరమైన భూమిని ప్రభుత్వానికి చెందే విధంగా కోర్టును ఆశ్రయించగా కోర్టు సానుకూలంగా స్పందిస్తూ వైజాగ్ కాలనీ గల రెండు ఎకరాల ప్రభుత్వ భూమి నాగార్జున సాగర్ పరివాహక ప్రాంత భూమిగా కోర్టు తేల్చి చెప్పేసింది.

వైజాగ్ కాలనీలో అక్రమంగా లేఅవుట్ చేసిన భూమి ప్రభుత్వ భూమి అయినప్పటికీ ప్రభుత్వ భూమిని కాపాడాలన్న సదుద్దేశంతో అప్పటి గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్న వారిపై నోటీసులు ఇచ్చినప్పటికీ వాటిని లెక్కచేయకుండా రాజకీయ ప్రోత్బలంతో అధికారుల అండదండలతో నిర్మాణాన్ని చేపట్టారు. కానీ కోర్టు తీర్పు ఇచ్చిన ప్రకారం ప్రభుత్వపరమైన భూమిలో ఎటువంటి నిర్మాణాలు చేపట్టవద్దని గ్రామపంచాయతీ కార్యదర్శి వారికి ఇచ్చిన నోటీసులో తెలియపరచినప్పటికీ వాటికి విరుద్ధంగా అక్రమనాధారులు నిర్మాణాన్ని చేపట్టారు. ప్రస్తుత పరిస్థితుల్లో సంబంధిత అధికారులు వైజాగ్ కాలనీలోని రెండు ఎకరాల నాగార్జునసాగర్ పరివాహక ప్రాంత భూమిని కోర్టు తేల్చి చెప్పిన విధంగా భూమిని ప్రభుత్వానికి స్వాధీనం చేసుకుంటారా లేక రాజకీయాలకు తలోగ్గి కమిషన్ల కోసం కక్కుర్తి పడి ప్రభుత్వపరమైన భూమిని వదిలేస్తారా అన్నది గ్రామ ప్రజలలో చర్చనీయంగా మారింది. నాగార్జున పరివాహక ప్రాంతమైన రెండు ఎకరాల ప్రభుత్వ భూములు సంబంధిత ఇరిగేషన్ రెవెన్యూ అధికారులు రాజకీయాలకు తలోగ్గాకుండా అక్రమంగా ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు చేపట్టిన నిర్మాణాలను సంబంధిత రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు కూల్చివేస్తారా లేక ఆ నిర్మాణాలను స్వాధీనం చేసుకుంటారా అన్న సందిగ్ధంలో ప్రజలు ఉన్నప్పటికీ అధికారులు కోర్టు తీర్పును స్వాగతిస్తారా లేక తిరస్కరిస్తారా అనుమానాలు గ్రామ ప్రజలలో తలెత్తున్నాయి. గతంలో అధికారుల అలసత్వం మొండివైఖరితో ప్రభుత్వ భూమిలో అక్రమ లేఅవుట్లు వేయగా ఆ భూమి వల్ల అభం శుభం తెలియని అమాయక ప్రజలు మోసపోగా ప్రభుత్వ భూమిలో అక్రమాలు చేసిన రియల్టర్లు అమాయక ప్రజలకు అమ్మి సొమ్ము చేసుకున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఇరిగేషన్ రెవెన్యూ అధికారులు ప్రభుత్వపరమైన భూమిని అందేలా చూడాలని ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. అదేవిధంగా మళ్లీ ఇలాంటి అక్రమ వెంచర్లను ప్రజలను అభ్యపెట్టి ప్రభుత్వ భూములను అమ్మేశము చేసుకున్నాయి వ్యక్తులపై ప్రభుత్వ బలమైన చర్యలు తీసుకునే విధంగా అధికారులు పనిచేయాలని ప్రభుత్వాధికారులపై ప్రజలకు నమ్మకం కలిగే విధంగా అధికారుల పనితీరు ఉండాలని ప్రజలు కోరుతున్నారు. ఇలాంటి అక్రమ వెంచర్లు వేసి అమాయక ప్రజలను మోసం చేసి వారి కష్టార్జితాన్ని దోచుకునే ఇలాంటి రియల్ ధరలపై సంబంధిత ఉన్నతాధికారులు అధికారులు చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# మీర్పేట చందన చెరువు వద్ద దొడ్డి కొమరయ్య విగ్రహావిష్కరణ





బాలాపూర్, వార్త మిర్రర్ : మీర్పెట్ మునిసిపల్ కార్పొరేషన్ లో చందన చెరువు వద్ద తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని మీర్ పేట మున్సిపల్ కార్పొరేషన్ కురుమ సంగం అధ్యక్షుడు సిద్దాల మహేష్ ఆధ్వర్యంలో ప్రతిష్టించారు . మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు సిద్దాల లావణ్య బీరప్ప , సిద్దాల పద్మ అంజయ్య , సిద్దాల లార్డ్స్ బీరప్ప , సిద్దాల మౌనిక శ్రీశైలం తమ సొంత నిధులతో విగ్రహాన్ని ప్రతిష్ట కోసం సహకరించారు. దొడ్డి కొమరయ్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అతిథులు మీర్పెట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గ దీప్ లాల్ చౌహాన్, డెప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ల భూపాల్ రెడ్డి ,తెలంగాణ పోరెడ్డిపద్మ భాస్కర్ రెడ్డి ,రాష్ట్ర కురుమ సంగం ఉపాధ్యక్షుడు క్యామ మల్లేశ్ , మీర్పేట మున్సిపల్ కారోరేషన్ కార్పొరేటర్ ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్ , దోమలపల్లీ రాజ్ కుమార్ , ఉయ్యాల నవీన్ గౌడ్, బొక్క రాజేందర్ రెడ్డి , మదారి సురేఖ రమేష్, మరియు కురుమ సంఘం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సభ్యులు పెద్ద కురుమ సిద్ధల భారత్ గారు, షెల్వోజి బొడ్డు ధనరాజ్ గారు మరియు సభ్యులు పాల్గొన్నారు.

# గ్రేటర్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ సభ్యత్వ నమోదు గడువు పొడిగింపు

## ::: 28 వరకు దరఖాస్తుల స్వీకరణ

హైదరాబాద్ బ్యూరో, నవంబర్ 24, వార్త మిర్రర్ : గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ సభ్యత్వ నమోదు గడవు ఈనెల 28 వ తేదీ వరకు పొడిగించినట్లు సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య, కార్యదర్శి బొల్లం శ్రీనివాస్ తెలిపారు. సొసైటీలో సభ్యత్వం కోసం దరఖాస్తు చేసుకునేందుకు చివరి తేదీ ఈ నెల 25 కాగా శని,ఆదివారాలు బ్యాంకులకు సెలవు అయినందున చాలా మంది డీడీలు తీయలేక పోయినట్టు తెలుస్తోందని, దీనిని దృష్టిలో పెట్టుకుని మరో మూడు రోజులు పొడిగించడం జరిగిందని తెలిపారు. సొసైటీలో సభ్యత్వం పొందేందుకు ఇది చివరి అవకాశంగా గ్రహించి గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని వివిధ పత్రికలు, టీవీ న్యూస్ చానాళ్ళలో పని చేస్తున్న జర్నలిస్టులు దరఖాస్తు చేసుకోవాలని వారు కోరారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కనీసం ఐదేళ్లు జర్నలిస్టుగా పనిచేస్తున్నట్టు ఆధారాలు అనగా ధృవీకరణ పత్రం (ఐడీ కార్డు, అక్రెడిటేషన్ కార్డు లేదా మీడియా సంస్థ నుంచి అపాయింట్మెంట్, సర్వీస్ లెటర్) తో పాటు స్థానిక నివాస ధృవీకరణ (ఆధార్ కార్డు లేదా గ్యాస్ బిల్), రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు దరఖాస్తు ఫారానికి జత చేయాలని వారు సూచించారు. వీటితో పాటు ఈ నెల 18 నుంచి 28వ తేదీ లోపల “ గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైట్” (%+తీమఘ్వతీ ఎఎ జీశీబతీఖుశ్రీఅర్ం హీూజ ఎశీబంఱఅస్త్ర ంశీఛఱవ్ఎ%) పేరిట రూ.1550 బ్యాంక్ డిమాండ్ డ్రాఫ్ట్ (డీడీ) దరఖాస్తు ఫారానికి జత చేయాలని కోరారు. దరఖాస్తు ఫారాలు వనస్థలిపురంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి దగ్గరలో గల టీవీ కాలనీ ఫేస్ 4, ప్లాట్ నెంబర్ 198 లో గల సొసైటీ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు లభిస్తాయని, అర్హులైన జర్నలిస్టులు సభ్యత్వానికి కావలసిన సర్వీస్ ఆధారాలు, డీడీ తో సొసైటీ కార్యాలయానికి వచ్చి దరఖాస్తు చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. సీనియారిటీ కోసం మీ పూర్తి సర్వీసు సీనియారిటీ ఆధారాలు ఉంటే జత చేయాలని సూచించారు. మిగతా వివరాలకు ఫోన్ నెంబర్ 9100933723, 7799681212, 9393353519 లను సంప్రదించాలని కోరారు.



## పారిశుధ్ధ్య కార్మికుల సమస్యలపై ఎంపీ ఈటలకు కుర్మన్న విజ్ఞప్తి

సికింద్రాబాద్, నవంబర్ 24 వార్త మిర్రర్... మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేంద్ర ను కప్రా సర్కిల్ మున్సిపల్ ఉద్యోగుల సంఘం బీఆర్ టి యు అధ్యక్షులు జి. కురుమన్న కార్మికుల సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. కార్మికుల సమస్యలను త్వరితగతిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఎంపీ ఈచల కుర్మన్న విజ్ఞప్తి చేశారు.




# పల్లవి స్కూల్లో ఘనంగా క్రీడా వేడుకలు


సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 24... కీసరలోని పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్లో గ్రాండ్ తేజస్ క్రీడా ఈవెంట్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన నందిని అగసర తన ప్రోత్సాహకరమైన మాటలతో ఉత్సాహాన్ని నింపారు. గార్డ్ ఆఫ్ హానర్, సంప్రదాయ స్వాగతంతో వేడుక ప్రారంభమైంది. ఆ తర్వాత దీపాల వెలిగింపు, స్వాగత గీతాలు అందరిలో ఉత్సాహాన్ని నింపాయి. ఈ ఈవెంట్ 50మీటర్ల రన్నింగ్ రేస్, రిలే రేసులు, ఉత్తేజకరమైన మిక్స్డ్ రిలేతో సహా అథ్లెటిక్ ఈవెంట్ల శ్రేణిని ప్రదర్శించింది. క్రీడా పోటీలతో పాటు, నర్సరీ విద్యార్థులచే పోమ్ పామ్ డ్రిల్, గ్రేడ్ ద్వారా జుంబా డ్రిల్‌తో సహా వివిధ తరగతుల విద్యార్థులు అనేక ఆకట్టుకునే డ్రిల్‌లు ప్రదర్శించాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థుల క్రమశిక్షణ, ఉత్సాహం స్పష్టంగా కనిపించాయి. ఈ సందర్భంగా విద్యార్థుల అకాడమిక్ ప్రతిభను చాటారు. ఏడాది పొడవునా అత్యుత్తమ పనితీరు కనబరిచినందుకు అత్యుత్తమ అకాడమిక్ అచీవర్‌లకు ప్రత్యేక అవార్డులు అందించారు. విద్యావేత్తల పట్ల వారి అంకితభావం, పాఠశాల విద్యా ఖ్యాతికి వారు చేసిన కృషిని పాఠశాల అభినందించింది. బహుమతి పంపిణీ కార్యక్రమం ఉత్సాహభరితంగా జరిగింది. ప్రిన్సిపాల్ వార్షిక నివేదిక ఆకట్టుకుంది. గ్రేడ్ 3 నుంచి 5 వరకు విద్యార్థుల గ్రాండ్ ఫినాలే ప్రదర్శనతో వేడుక ముగిసింది. ఆ తర్వాత బెస్ట్ అథ్లెట్ అవార్డుల ప్రకటన, రిట్రీట్ ఆఫ్ ది ఫ్లాగ్, జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగిసింది. తేజస్ క్రీడ ఈవెంట్ అద్భుతమైన విజయాన్ని సాధించింది. విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులకు ప్రతిష్టాత్మకమైన జ్ఞాపకాలను ఈ వేడుక మిగిల్చింది.



## గ్రీన్ ఫీల్డ్స్ ఫామ్ లేఔట్ లో కలసపాటి డెవలపర్స్ వారి కార్తీకమాసం వనభోజనాలు

### - పేద మధ్యతరగతి ప్రజలు ఆర్థికంగా బలపడడమే మా లక్ష్యం-సి ఎండి కలసపాటి రామకృష్ణారావు

వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)మహేశ్వరం మండలం మనసాన్ పల్లి సమీపంలో కలసపాటి డెవలపర్స్ వారి నాలుగవ వెంచర్ గ్రీన్ ఫీల్డ్స్ ఫామ్ లేఅవుట్ ప్రారంభోత్సవ సందర్భం సందర్భంగా కార్తీక మాసం వనభోజనాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలసపాటి డెవలపర్స్ సి.ఎండి కలసపాటి రామకృష్ణారావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మా గ్రీన్ ఫీల్డ్స్ ఫామ్ లేఔట్ కు సమీపంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఫోర్త్ సిటీ కి అతి సమీపంలో. ఫోర్త్ సిటీకి మెట్రో ప్రారంభమవుతుందని, విప్రో సభ్యుల ప్లాంట్, ఫ్యాషన్ వర్సిటీ, సమీపంలో ఉందని మరో హైటెక్ సిటీగా మహేశ్వరం మారబోతుందని తెలిపారు ఈ ప్రాంతంలో అప్రూవల్ లేఔట్ లో కొనుగోలు చేయాలంటే గజం 28,000 నడుస్తుందని జిపి లేఔట్ రీసెల్ ప్లాట్లు 23000 నడుస్తుందని తెలిపారు పేద మధ్యతరగతి ప్రజలు ఆర్థికంగా బలపడడమే మా లక్ష్యంగా మా గ్రీన్ ఫీల్డ్స్ ఫామ్ లేఔట్ లో కేవలం 9.999/ ధర కే అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి కలసపాటి డెవలపర్స్ డైరెక్టర్స్, మార్కెటింగ్ ఏజెంట్లు, కలసపాటి డెవలపర్స్ సిబ్బంది భారీ సంఖ్యలో పాల్గొన్నారు



# ఈనెల 26న ఉచిత నేత్ర వైద్య శిబిరం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 24జగిత్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 26 తేదీ మంగళవారం రోజున ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించినట్లు జగిత్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు తాటిపాముల వినోద్ కుమార్, కార్యక్రమం చైర్ పర్సన్ తంగెళ్ల రమేష్ తెలిపారు. రేకుర్తి వైద్యుల చే నిర్వహించే ఉచిత నేత్ర వైద్య శిబిరానికి హాజరై నేత్ర పరీక్షలు చేసి మోతే బిందు ఆపరేషన్ అవసరమైన వారికి రేకుర్తి కరీంనగర్ నేత్ర వైద్య హాస్పిటల్ లో కంటి ఆపరేషన్ చేయనున్నట్లు తెలిపారు. ఇట్టి శిబిరం జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఎద్దండి కన్వెన్షన్ హాల్ మేన్ రోడ్ అల్లీపూర్ లో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు నిర్వహించ బడుతుందని పేర్కొన్నారు.

## భారతీయ జనతా పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసి స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

### బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

భారతీయ జనతా పార్టీ మునుగోడు నియోజకవర్గ సంస్థాగత ఎన్నికల సమావేశం గట్టుపల్ మండల కేంద్రంలోని స్థానిక ఫంక్షన్ హాల్లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు 6 గ్యారంటీలు 66 వాగ్దానాలు 420 పథకాలతో తెలంగాణ ప్రజలను నమ్మించి మోసం చేస్తూ హైడ్రా పేరుతో పేదల ఇల్లు కూల్చడమే కాకుండా మూసి ప్రక్షాళన పేరుతో 1,50,000 కోట్ల అవినీతికి తెర లేపారు కాబట్టి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న మోసాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు తెలియజేయాలని నియోజకవర్గ నాయకులకు పిలుపునిచ్చారు అదేవిధంగా భారతీయ జనతా పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసి స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలని నియోజకవర్గంలోని పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సంస్థాగత ఎన్నికల ఇన్చార్జ్ కట్ట సుధాకర్ రెడ్డి, మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్, అసెంబ్లీ కో-కన్వీనర్ కాసాల జనార్దన్ రెడ్డి, సంస్థాన్ నారాయణపురం మండలం నుండి బిజెపి మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజు



గౌడ్ , జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనగోని దేవేందర్ యాదవ్ , సభ్యత్వ ప్రముఖ్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర నరసింహ గౌడ్, జిల్లా నాయకులు జక్కర్తి బిక్షం, మండల కార్యదర్శి బూసా శ్రీను, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి గూడూరు మంజునాథరెడ్డి, సాయి, మరియు తదితరులు పాల్గొన్నారు

# కాప్రా పద్మశాలి సంఘం అధ్యక్షులుగా దార్న మల్లయ్య

### కమిటీ సభ్యుల సహకారంతో సంక్షేమానికి పాటుపడుతూ దార్న మల్లయ్య

### కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహం ఆవిష్కరణ

కాప్రా,వార్తా మిర్రర్,నవంబర్ 24:కాప్రా పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షులుగా దార్న మల్లయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా హరిదెడ్డి కృష్ణ భీమేష్,కుచెల పులిపాటి వెంకటేశం,ప్రధాన కార్యదర్శిగా రావిరాల ముత్యాలు సంయుక్త కార్యదర్శులుగా కందగట్ల బాలరాజ్ సంఘశెట్టి సత్యనారాయణ రాపోలు హేమలత,కోశాధికారిగా మద్దె ఆనందం,సంఘం డైరెక్టర్లుగా గుర్రం సురేష్ బాబు కోడేటి యజ్ఞ నారాయణ,నక్క శాంతి వనమాల వీణా దేవి తదితరులను ఎన్నుకున్నారు. ఆదివారం ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని కాప్రా మార్కండేయ నగర్ లోని,మార్కండేయ భవన్లో కాప్రా పద్మశాలి సంక్షేమ సంఘం ఎన్నికల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 42 మంది అభ్యర్థులు అధ్యక్ష కార్యదర్శులకు పోటీ పడి నామినేషన్లు దాఖలు చేశారు. నూతనంగా ఏర్పడిన బైలాస్ కమిటీ పోటీపడ్డ అభ్యర్థులందరినీ సమావేశపరిచి అందరి నామినేషన్ విత్ డ్రా చేయించి,ఎన్నికల కమిటీ ఆధ్వర్యంలో దార్న మల్లయ్యను అధ్యక్షునిగా అందరి సభ్యుల ఆమోదంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పద్మశాలి సంక్షేమ సంఘం కన్వీనర్ గా వంగరి మోహన్ రావు,కో కన్వీనర్లు గా దుడుక దశరథ,చాట్ల పోశెట్టి రాపోలు రాంలాల్,తాటిపాముల శంకర్ లను ఎన్నుకున్నారు. సంఘానికి అనుబంధంగా గతంలో ఎన్నుకున్న ఎనిమిది కమిటీలకు అదనంగా కొత్తగా నూతన యువజన కమిటీ,స్పోర్ట్స్ కల్చరల్ కమిటీ టూర్స్ ట్రావెల్స్ కమిటీలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన మల్లయ్య మాట్లాడుతూ కాప్రా పద్మశాలి సంక్షేమ సంఘ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, తనను నమ్మి అధ్యక్ష పదవి కట్టబెట్టిన పద్మశాలి కుల బంధువులందరికీ ధన్యవాదాలు తెలిపారు. కాప్రా పద్మశాలి



సంక్షేమ సంఘం భవనం అభివృద్ధిలో భాగంగా సంఘ సభ్యుల సహకారంతో భవనానికి నూతన ఏసి జనరేటర్ చిమ్ని ఏర్పాటు చేయిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం మాజీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బింగి సత్యనారాయణ వనం సత్యనారాయణ,రాష్ట్ర మీడియా అధ్యక్షులు బొమ్మ అమరేందర్,నాగారం పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు వెంగళ మధుసూదన్,సంఘ సంక్షేమ సభ్యులు మహిళా నేతలు తదితరులు పాల్గొన్నారు. ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఆవిష్కరించిన రాజ్ కుమార్,పట్టాభికాప్రా పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ భవనం ముందు ఏర్పాటుచేసిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజకుమార్,రాష్ట్ర ప్రధాన సలహాదారులు తాటికొండ పట్టాభి,మాజీ రాష్ట్ర అధ్యక్షులు బూర మల్లేష్ లు ముఖ్య అతిథులుగా విచ్చేసి బాపూజీ విగ్రహాన్ని ఆవిష్కరించి ఘనంగా పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంక్షేమ సంఘం ప్రతినిధులు మహిళా సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు.

## కలసపాటి డెవలపర్స్ వారి 4 వ గ్రీన్ ఫీల్డ్స్ ఫామ్ లేఔట్ లో వన భోజనానికి విచ్చేసిన మార్కెటింగ్ సిబ్బందికి ధన్యవాదాలు

### కలసపాటి డెవలపర్స్ సి.ఎండి రామకృష్ణారావు (ఆర్ కె )

వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)




మహేశ్వరం మండలం మనపాన్ పల్లి సమీపంలో కలసపాటి డెవలపర్స్ వారి 4 వ గ్రీన్ ఫీల్డ్స్ ఫామ్ లేఔట్ ప్రారంభోత్సవానికి కార్తీక మాస వనభోజనానికి విచ్చేసిన మార్కెటింగ్ డైరెక్టర్స్, మార్కెటింగ్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కలసపాటి డెవలపర్స్ సి.ఎండి రామకృష్ణారావు (ఆర్ కె) ఈ సందర్భంగా మాట్లాడుతూ మహేశ్వరం పట్టణానికి అతి సమీపంలో పేద మధ్యతరగతి ప్రజలు ఆర్థికంగా ఎదగడమే లక్ష్యంగా కలసపాటి డెవలపర్స్ వెంచర్ వేస్తుందని గుర్తు చేశారు ఈ 4 వ గ్రీన్ ఫీల్డ్స్ ఫామ్ లేఔట్స్ లో అతి తక్కువ ధరలో 9.999/ధరకే అందిస్తున్నానని తెలిపారు ఈ వెంచర్ లో చుట్టూ ప్రహరీ గోడ, ఆర్గానిక్ ఫ్రూట్స్ చెట్లు డ్రిప్పు ఇరిగేషన్ ద్వారా, జామ, కొబ్బరి ,పనస ,దానిమ్మ, నారేడు, సపోటా ఫ్రూట్స్, అనేక రకాల ఫ్రూట్ చెట్లను డ్రిప్ ద్వారా పెంచుతూ కస్టమర్లకు అందిస్తున్నామన్నారు. లేఅవుట్ కు అతి సమీపంలో రీజినల్ రింగ్ రోడ్ పది నిమిషాలు, ఎల్బీనగర్, గచ్చిబౌలి నుంచి 30 నిమిషాల సమయంలో వెంచర్కు చేరుకోవచ్చు అని అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ డైరెక్టర్స్ బ్రహ్మం, ఎంఎస్ గౌడ్,బండారి మణిదీప్, జిశాన్ అలీ, ఎల్లయ్య గౌడ్, గొల్లూరి గణేష్ నగర్, రమేష్, శ్రీను, రాకేష్ ,పాండు, దేవుడు నాయుడు, వలి , శివ, రామారావు, రామన్, తదితరులు మార్కెటింగ్ సిబ్బంది పాల్గొన్నారు



## దొడ్డి కొమురయ్య విగ్రహ ఆవిష్కరణ చేసిన సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. ధనుంజయ్ నేత ) .. నవంబర్ 23 ==

మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట్ మునిసిపల్ కార్పోరేషన్ పరిధిలోని 17వ డివిజన్ పరిధిలోని చందన చెరువు కట్టపైన జిల్లెలగూడ కురుమ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీమంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పట్లోల్ల సబితా ఇంద్రా రెడ్డి .ఈ కార్యక్రమంలో మీర్ పేట్ బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి మీర్ పేట్ మునిసిపల్ కార్పోరేషన్ ప్రజాప్రతినిధులు, బి.ఆర్.యస్ పార్టీ నాయకులు, కురుమ సంఘం అధ్యక్షులు, కురుమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కవాడిగూడలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ లో పాల్గొన్న నగర డిప్యూటీ మేయర్ శ్రీలత అశోక్ రెడ్డి దంపతులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 24 ...కవాడిగూడలో నిర్వహించబడిన శ్రీ అయ్యప్ప స్వామి మహా పడి పూజ మహోత్సవంలో గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ దంపతులు మోతే శ్రీలత శోభన్ రెడ్డి టీ.టీ.యూ.సీ రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ పడి పూజ శ్యామ్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, ఆ మణికంఠుని ఆశీర్వాదం ప్రతి ఒక్కరి మీద ఉండాలని ప్రార్థించారు.




## లయన్స్ క్లబ్ అల్పాహార వితరణ 750 రోజులు డైమండ్ శ్రీనివాస్ నేతృత్వంలో కొనసాగడం అభినందనీయం

### ఎస్ఐ మోహన్

మిర్యాలగూడ, నవంబర్ 24:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగుల సహాయకులకు ప్రతిరోజు ఉదయం వేళ అల్పాహార వితరణ లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ డైమండ్ శ్రీనివాస్ నేతృత్వంలోఆదివారం నాటికి 750 రోజులయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320 ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ వీల్స్ లయన్స్ క్లబ్ మిర్యాలగూడ వనిత డైమండ్ ద్వార కాడింగు సైదులు సతీమణి యాదమ్మ, దాసరి నరసింహ నాగమ్మ, చెల్లెలు మంగతాయాల దాతృత్వంతో 2 మిర్యాలగూడ మెయిన్ క్లబ్ లు మీల్స్ అండ్ మీల్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి ట్రాఫిక్ ఎస్ఐ బండి మోహన్ యాదవ్ మాట్లాడుతూ ప్రతిరోజు ఆసుపత్రిలో రోగుల వెంట వచ్చే సహాయకులకు ఉచిత అల్పాహార వితరణ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. గత 750 రోజుల నుంచి ఈ కార్యక్రమానికి కోఆర్డినేటర్ వ్యవహరిస్తున్న డైమండ్ శ్రీనివాస్ లయన్స్ క్లబ్ టీం లీడర్లకు అభినందించారు. ఈ కార్యక్రమం నిరంతరంగా కొనసాగించేందుకు స్వచ్ఛంద సంస్థలు దాతలు ముందుకు రావాలని ఎస్ఐ మోహన్ పిలుపునిచ్చారు. ఆసుపత్రి ప్రాంగణంలో 300 మందికి పైగా అల్పహారం, అరటి పళ్ళు జిలేబి పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ లీడర్స్ కోల సైదులు ముదిరాజ్, బి. ఎం. నాయుడు. సింగ రాంబాబు, రాంరెడ్డి, గట్టు సేవిత, మధు స్వప్న విజయ మాధవి వెంకటేశ్వర్లు నాగభూషణం, ఐ టెక్నీషియన్ రమేష్, తారాసింగ్ పాల్గొన్నారు.




## సీపీఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలంటూ ఇంటింటి ప్రచారం

మిర్యాలగూడ , నవంబర్ 24:- (వార్త మిర్రర్)డిసెంబర్ 2, 3, 4న మిర్యాలగూడలో జరిగే సిపిఎం జిల్లా 21వ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని సీతారాంపురంలో మహాసభల కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20 ఏళ్ల తర్వాత సిపిఎం జిల్లా మహాసభలు మిర్యాలగూడలో జరుగుతున్నాయని తెలిపారు. ఇక్కడ మహాసభలు జరగడం ప్రాధాన్యత ఉందని చెప్పారు. పేద ప్రజల కోసం నిరంతరం పోరాటం సాగించే ఎర్రజెండా జిల్లా మహాసభలు విజయవంతంకై ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. డిసెంబర్ 2న ఎన్ఎస్పి క్యాంపులో మహాప్రదర్శన భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. సభకు ప్రతి ఇంటి నుంచి ఒకరు తప్పనిసరిగా రావాలని కోరారు. మహాసభలకు సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి.రాఘవులు హాజరవుతున్నట్లు తెలిపారు. 3, 4న ప్రతినిధుల సభ బృందావన్ గార్డెన్ లో జరుగుతుందని తెలిపారు. జిల్లాలో పెండింగ్ ఉన్న ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో మౌలిక సదుపాయాలు కల్పన కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలుపరిచి సంక్షేమ పథకాలు అందరికి అందించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భవాండ్ల పాండు, ఆయూబ్, వీరాచారి, గుంటోజు విష్ణు, షరీఫ్ పాల్గొన్నారు. పట్టణంలోని 34వ వార్డులో సిపిఎం నల్గొండ జిల్లా 21వ మహాసభలు జయప్రదం కోసం కార్మికులకు డిసెంబర్ 2న జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం ఒన్ టౌన్ కార్యదర్శి మల్లు గౌతంరెడ్డి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రేముడాల పరుశురాములు సిపిఎం టౌన్ నాయకులు దైద దేవయ్య, తక్కలపల్లి ఏసుబాబు, బంటు రామారావు, వజీర్ కోరారు.

## ఫీజుకు డబ్బుల్లేక కూలీ పనులకు వెళ్తున్న గిరిజన బిడ్డ

### - ఆర్థిక, సామాజిక స్థిరత్వం సాధించేందుకు చదువే మార్గమని ఆ దిశగా అడుగులు వేస్తోంది




మిర్యాలగూడ నవంబర్ 24:-( వార్త మిర్రర్ ప్రతినిధి) హార్టికల్చర్ కళాశాలలో సీటు వచ్చిన ఫీజు చెల్లించేందుకు డబ్బులు లేక నిరుపేద గిరిజన బిడ్డ కూలీ పనుల బాట పట్టింది. తన లక్ష్యం చేరుకునేందుకు సాయం చేసే చేతుల కోసం ఎదురుచూస్తోంది మౌనిక. నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం వాటర్ ట్యాంక్ /తండ గ్రామానికి చెందిన నూనావత్ లింగా, శాంతి దంపతులకు ఇద్దరు కుమార్తెలు పెద్ద కూతురు మౌనిక, కల్యాణీ లు కాగా మౌనిక మూడేళ్ల వయసులో తల్లి మరణించగా నాన్న మరో పెళ్లి చేసుకొని తన దారి తాను చూసుకున్నాడు. అప్పటినుండి అక్క చెల్లెలను వాళ్ళ అమ్మమ్మ బాణావత్ లచ్చి మామయ్య శ్రీను వీళ్ళ ఆలనా పాలనా చూసుకున్నారు. మౌనిక చదువు కోసం నల్గొండ చారుమతి అనాధశ్రమంలో చేర్చారు. చదువుపై తనకున్న ఆసక్తితో బైపీసీ విభాగంలో 9.9 గ్రేడ్ మార్కులతో ఇంటర్మీడియట్ పూర్తి చేసింది. పసి ప్రాయంలో తల్లిదండ్రుల ప్రేమకు దూరమైన ఆ యువతీ జీవితంలో ఉన్నతంగా స్థిర పడాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతోంది. శ్యామల నాగసేనారెడ్డి ప్రోత్సాహంతో ఈఏపీ సెట్, నీట్ పరీక్షలను రాసింది. దీంతో మహబూబాబాద్ జిల్లా మాల్యాలలోని హార్టికల్చర్ కళాశాలలో కన్వీనర్ కోటాలో సీటు వచ్చింది. అయితే అమ్మమ్మ బాణావత్ లచ్చి, మేనమామ శ్రీను కొంత చదువులకు సాయం చేస్తున్నప్పటికీ పూర్తిస్థాయిలో ఫీజు చెల్లించే పరిస్థితి లేకపోవడంతో తన చదువును కొనసాగించేందుకు అవసరమైన ఫీజు చెల్లింపుకు ఉన్నత చదువుకు వ్యాపార, సామాజిక వేత్తలు ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తుంది. చదువుకొని డాక్టర్ అవుతానని తర్వాత నాలాంటి వారికి చేయూతనిస్తానని అంటున్న మౌనిక.

## బస్తీ దవాఖానలలో మందులు అందుబాటులో ఉండాలి

### బిఆర్ఏస్ నేత తిరందాసు



మిర్యాలగూడ , నవంబర్ 24:-( వార్త మిర్రర్)మిర్యాలగూడ పట్టణంలోని బస్తి దావఖానాలలో ప్రజలందరికీ అందుబాటులో మందులు ఉంచాలని ప్రభుత్వాన్ని బిఆర్ఎస్ నాయకులు తిరందాసు విష్ణు డిమాండ్ చేశారు. సరైన మందులు లేక సామాన్య ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చుట్టూ తిరుగుతున్నారా న్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి అన్ని రకాల మందులు అందుబాటులో విధంగా ఉండే విధంగా ప్రభుత్వం చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.



## క్రిస్మస్, నూతన సంవత్సర వేడుకల సందర్భముగా భద్రత కల్పించండి

### రాయికల్ మండల క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 24క్రిస్టమస్ పండుగను పురస్కరించుకొని తేది 25-11-2024 నుండి తేది 25-12-2024 వరకు రాయికల్ మండలంలోని గ్రామాలలో, పట్టణాలలో నివాసముంటున్న క్రైస్తవ గృహములలో క్రిస్మస్ వేడుక సందర్భముగా క్రిస్మస్ వేడుకలు (క్యారల్స్) నిర్వహించడం జరుగుతుంది. ఆ తదుపరి తేది : 25-12-2024 నుండి తేది 01-01-2025 వరకు జరుగు నూతన సంవత్సర వేడుకలతో ముగించడము జరుగుతుంది. ఇట్టి దినములలో ఆయా గ్రామాలలో, పట్టణాలలో క్రైస్తవ గృహములకు పాస్టర్లు వెళ్ళి క్యారల్స్ నిర్వహించు సమయంలో ఏ విధమైన శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకొనుటకు గాను విన్నపము చేయుచున్నామని అధ్యక్షులు పాస్టర్ దూలూరి ప్రసాద్, బర్నబా అనోక్, సంతోష్, రూబేర్ తో కలిసి రాయికల్ ఎస్ ఐ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.




## శ్రీ మార్కండేశ్వర దేవస్థానము యందు కార్తీక దీపోత్సవం

సంస్థాన్ నారాయణపురం,నవంబర్ 24,( వార్త మిర్రర్):సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో శ్రీ మార్కండేశ్వర దేవస్థానము యందు 25.11.2024 సాయంత్రం 5 ఐదు గంటలు నుండి 9 తొమ్మిది గంటలు వరకుకార్తీక దీపోత్సవం కార్యక్రమము నిర్వహించబడుతుందని దేవాలయ కమిటీ అధ్యక్షుడు సూరపల్లి కుచేల్,ప్రధాన కార్యదర్శి గుర్రం వెంకటేష్,ఒక ప్రకటన లో తెలిపారు. మహాశివుడికి ఎంతో ప్రీతికరమైన కార్తీక మాసంలో సోమవారం రోజున శివలింగానికి అభిషేకం,పూజా కార్యక్రమాలు నిర్వహించబడతాయిని గ్రామమహిళలందరూ మార్కండేశ్వర దేవస్థానములో జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యవర్గం, తదితరులు, పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

వార్త మిర్రర్ మల్లాపూర్ నవంబర్ 24

మల్లాపూర్ మండలం సాతారం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు 2008 - 2009 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం నాడు తాము చదువుకున్న పాఠశాలలోనే మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సమావేశం అవ్వాలని నిర్ణయించుకొని పాఠశాలకే ఉపాధ్యాయులను ఆహ్వానించి సమావేశాన్ని పాఠశాల ఆవరణలోనే అన్ని రకాల ఏర్పాట్లను చేసుకుని స్కూల్ వాతావరణం లోనే సాతారం పాఠశాలలోనే సమ్మేళనం జరుపుకున్నారు ఈ సమావేశానికి ప్రధానోపాధ్యాయులు రాంప్రసాద్ ఉపాధ్యా యులు రాజన్న, భాస్కర్,శ్రీనివాస్ , వెంకటేశ్వర్లు , శ్రీనివాస్ హాజరయ్యారు విద్యార్థులు అందరూ కలిసి ఉపాధ్యాయులని సన్మానించారు విద్యార్థులందరూ తమ తమ మిత్రులతో కలిసిమెలిసి ఆటపాటలతో ఆనందంగా ఒకరి బాగోగులు మరొకరు తెలుసుకొని సమయం తెలియదు అన్నట్టుగా గడిపేశారు

## ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ల రద్దుకై న్యాయపోరాటం చేస్తామన్న బీసీ రాజ్యాధికార సమితి.

### త్వరలో హై కోర్ట్ లో రిట్ పిటిషన్ దాఖలు

### ప్రతీ జిల్లాలో సదస్సులు, ఢిల్లీలో భారీ ధర్నా

### రౌండ్ టేబుల్ సమావేశంలో బీసీ రాజాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్




హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి (ఏలే భాస్కర్)...రాష్ట్రంలో కేంద్రంలో బీసీ ఎస్సీ ఎస్టీ వర్గాలకు ప్రతిబంధకంగా మారిన ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ల రద్దుకై బీసీ రాజ్యాధికార సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు భండారి పద్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశానికి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు .. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల ద్వారా డీఎస్సీ గ్రూప్ 4 యూపీఎస్సీ ఐఐటి నీట్ టీచర్ ఎడ్యుకేషన్ తదితర విభాగాల్లో బీసీలకు ఎస్సీ ఎస్టీలకు జరుగుతున్న అన్యాయాన్ని దాసు సురేష్ సంఖ్యాపరంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.. ఈ విధంగా అవకాశాలు చేజారుతుంటే బీసీ ఎస్సీ ఎస్టీలు ఇంకా ఎంతకాలం మౌనంగా ఉండాలని ప్రశ్నించారు.. ఈ దుర్భర పరిస్థితికి కారణాలు ఏమిటో ఆలోచించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.. ఊరికి ఒకరు కలిసి వస్తే రాష్ట్రంలో, దేశంలో రాజకీయ పార్టీలకు బీసీల పట్ల అనివార్యత సృష్టిస్తామని ఇంటికొకరు కలిసి వస్తే రాజ్యాధికారాన్ని అట్టడుగు వర్గాల చేతిలో బహుమతిగా అందిస్తామని దాసు సురేష్ పిలుపునిచ్చారు..తదనంతరం దాసు సురేశ్ మీడియా తో మాట్లాడుతూ ఎటువంటి ప్రాతిపదిక లేకుండా అశాస్త్రీయంగా, అన్యాయంగా పార్లమెంటులో అగ్రవర్ణ ఆధిపత్య పార్టీల ఆమోదంతో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు దొడ్డిదారిన పార్లమెంట్ లో ప్రవేశించాయని బీసీ రాజాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్ పేర్కొన్నారు.103వ రాజ్యాంగ సవరణ ద్వారా 2019లో ప్రవేశపెట్టిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల ద్వారా నేడు అట్టడుగు వర్గాలకు విద్య ఉద్యోగ అవకాశాలు అందక యువత నైరాశంలోకి నెట్టబడి పరిస్థితులు దయనీయంగా మారాయని దాసు సురేశ్ పేర్కొన్నారు. ఈడబ్ల్యూఎస్ వలన బీసీ ఎస్సీ ఎస్టీ లకు కొనసాగుతున్న తీవ్రమైన నష్టాన్ని పూడ్చడానికి త్వరలోనే హై కోర్ట్ లో రిట్ పిటిషన్ దాఖలు చేయనున్నామని దాసు సురేష్ తెలిపారు..103వ రాజ్యాంగ సవరణలో పేర్కొన్న విధంగా జనరల్ స్థానాలకు కేటాయించబడిన 50% భాగంలో 10 శాతం మేరకు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అందాల్సి ఉండగా ఈరోజు ప్రభుత్వాలు మొత్తం 100% లో 10% రిజర్వేషన్ లను అగ్రవర్ణ పేదలకు అందించడం అనాలోచిత చర్యగా భావిస్తున్నామని దాసు సురేష్ పేర్కొన్నారు.. 8 లక్షల పైబడిన సంపాదన ఉన్న బీసీ వర్గాలను క్రిమి లేయర్ గా అభివర్ణిస్తు వారిని రిజర్వేషన్లకు దూరం చేస్తూ 8 లక్షల సంపాదన ఉన్న అగ్రవర్ణ విద్యార్థులను మాత్రం పేదవారుగా పరిగణించడం ఏ మేరకు సమంజసం అని దాసు సురేష్ పేర్కొన్నారు..దేశ సంపదపై అట్టడుగు వర్గాలు బలహీనవర్గాలు తమ వాటాను అడుగుతాయన్న నెపంతోనే దేశ జనగణనలో ఓబీసీల ఘనన చేపట్టడం లేదని దాసు సురేశ్ మండిపడ్డారు.దేశ జనాభా గణనలో బీసీల గణన ,మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా, దేశవ్యాప్తంగా ఎటువంటి ప్రాతిపదిగా లేకుండా హడావుడిగా తీసుకొచ్చిన ఈ డబ్ల్యూఎస్ రిజర్వేషన్ల రద్దు, బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు తదితర అంశాలపై దేశంలోని రాజకీయ పార్టీలను ఏకంచేసి బలమైన ఉద్యమాన్ని నిర్మించనున్నట్టు దాసు సురేష్ తెలిపారు.. ఇప్పటికే క్షేత్రస్థాయిలో బీసీల నాయకత్వాన్ని బలోపేతం చేస్తూ అన్ని జిల్లాలలో నాయకత్వ నిర్మాణాన్ని చేపట్టామని,యువ నాయకులను,మహిళలను ఢిల్లీకి తీసుకెళ్లి వ్యూహాత్మకంగా బీసీల సత్తాను ఢిల్లీకోటకు చాటుతామని తెలిపారు..పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో అన్ని రాజకీయ పార్టీల పార్లమెంటరీ ప్రతినిధులను కూడగట్టుకొని బృహత్తరమైన ప్రణాళికను చేపట్టనున్నామని అందుకోసం డిసెంబర్ 1 నుండి ఢిల్లీలోనే పాగా వెయ్యనున్నామని దాసు సురేశ్ తెలిపారు... కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ఉపకరించే విధంగా తమిళనాడు తరహాలో రాష్ట్రంలో ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ల అమలును రద్దు చేయాలని కోరారు.. జనరల్ స్థానాలలో బీసీ ఎస్సీ ఎస్టీలు రిజర్వేషన్లను పొందే జీవో 55 ను రద్దు చేసి కేవలం నిర్దిష్ట రిజర్వేషన్లకు మాత్రమే ఎస్సీ ఎస్టీ బీసీ అభ్యర్థులుపరిమితమయ్యే జీవో నెంబర్ 29 వలన తీవ్ర అన్యాయం జరుగుతుందనీ దీనిని పునః సమీక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..ఇంత అన్యాయం జరుగుతున్నా బీసీ ఎస్సీ ఎస్టీ ఎమ్మెల్యేలు ఎంపీలు నోరు మెదపకపోవడంపై తీవ్ర అభ్యంతరకరమని ఆవేదన వ్యక్తం చేశారు..బీసీలు సమర్థమైన నాయకులను తయారు చేసుకోకపోవడం, నిర్ణయాలు జరిగే అసెంబ్లీ పార్లమెంటులలో ఈ వర్గాలు లేకపోవడం వల్లనే ఇటువంటి దారుణాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.యువత మహిళలు రాజకీయాల్లోకి రానంతవరకు ఈ పరిస్థితులు ఇలాగే కొనసాగుతాయని తెలిపారు.. అందుకే తాము క్షేత్రస్థాయిలో నాయకత్వ నిర్మాణానికి సంకల్పించామన్నారు.. అగ్రవర్ణాల ప్రజలు తమ వాటాను తాము అనుభవించుకుంటూనే బీసీ ఎస్సీ ఎస్టీల వాటాను కూడా అనుభవిస్తామనడం ఏ మేరకు సమంజసం ఉన్నారు.. ఇకపై అగ్రవర్ణాల వాటా అగ్రవర్ణాలు., అట్టడుగు వర్గాల వాటా అట్టడుగు వర్గాలు అనుభవించేలా సామాజిక న్యాయాన్ని సాధిస్తామన్నారుఈ పరిస్థితిని అధిగమించడానికి కిం కర్తవ్యం గా హైకోర్టులో రిట్పిటిషన్ దాఖలు చేస్తామని., శాశ్వత పరిష్కారంగా క్షేత్రస్థాయి నాయకత్వాన్ని పెంపొందించుకొని నిర్ణయాత్మక శక్తిగా బీసీలను మారుస్తామని తెలిపారు.. అట్టడుగు వర్గాలు బీసీలు రాజ్యాధికారం కోసం పోరాడకపోవడం వల్లనే అగ్రవర్ణాల అజమాయిషి కొనసాగుతుందని., అధికారం కోసం బీసీలు తిరగబడితే అనివార్యంగా అగ్రవర్ణాలు వారి కుర్చీలు ఖాళీ చేసే రోజు ఎంతో దూరంలో లేదని దాసు సురేష్ పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో ప్రధానవక్తులుగా ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ బాగయ్య లా కాలేజ్ మాజీ డీన్ గాలి వినోద్, బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ కత్తుల కవిత, ఉపాధ్యక్షురాలు ఏరుగొండ హైమావతి, రాష్ట్ర కార్యదర్శి ముంజాల రాజేందర్ గౌడ్, రాష్ట్ర కమిటీ సభ్యులు దామెరకొండ కొమురయ్య , కుమారస్వామి యాదవ్ ,రాష్ట్ర యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ మడత కిషోర్, ప్రధాన కార్యదర్శి వరిపల్లి అనిల్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు బండారు పద్మావతి, ప్రధాన కార్యదర్శి పారసాని దుర్గేష్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు గాజు యుగంధర్ యాదవ్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు వీరేందర్ గౌడ్, ఉమ్మడి వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షులు జూలూరి రమేష్, కరీంనగర్ జనరల్ సెక్రెటరీ కుమార్ గౌడ్, మహిళా నాయకురాలు ప్రసన్న, భాగ్యలక్ష్మి, మహబూబ్నగర్ జిల్లా ఇన్చార్జ్ రాజు ముదిరాజ్, హనుమకొండ మండల అధ్యక్షులు జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## సీ.ఎం సొంత ఊర్లో మాజీ సర్పంచ్ ఆత్మహత్య చేసుకోవడం బాధాకరం

### - ఆత్మహత్యకు ప్రేరేపించిన వారిపై చర్యలుతీసుకోవాలిలి

### - మృతి పై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం

### - బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

### - ప్రభుత్వ ఆసుపత్రిలో మాజీ సర్పంచ్ పి.సాయి రెడ్డి మృతదేహాన్ని సందర్శించిన టీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



కల్వకుర్తి నవంబర్ 24 వార్త మిర్రర్ ప్రతినిధి:-సీ.ఎం సొంత గ్రామమైన కొండారెడ్డిపల్లిలో మాజీ సర్పంచ్ పి.సాయిరెడ్డి ఆత్మహత్యకు పాల్పడడం బాధాకరమని టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నేత ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. ఆదివారం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో మార్చురీలో ఉన్న మాజీ సర్పంచ్ పి. సాయి రెడ్డి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి, నివాళు లర్పించారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరులు భయభ్రాంతులకు గురిచేయడం వల్లే 15 సంవత్సరాలు గా , ఆ గ్రామానికి సర్పంచిగా సేవలు అందించిన పి.సాయి రెడ్డి ఆత్మహత్య చేసుకోవడం సిగ్గుచేట అన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ జేసి, రాజ్యాంగేతర శక్తులుగా ముఖ్యమంత్రి సోదరులు తయారయ్యారు. ప్రజాపాలన గాలికి వదిలి నిరుపేదల భూములను గుంజుకోవడం,వారిపై తప్పుడు కేసులు పెట్టించడం ప్రభుత్వానికి అలవాటుగా మారిందన్నారు . అలాగే పోలీసులు రాజ్యాంగానికి,భారతీయ న్యాయ సంహితకు కట్టుబడి పనిచేయాలని, రాజకీయ నాయకుల మెప్పుకోసం పనిచేయడం చట్టాన్ని తుంగలో తొక్కినట్లేనన్నారు. కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ సోదరులు ఆయన అనుచరులు చేసిన అరాచకాలను భరించలేక ఆత్మహత్యకు పాల్పడడం బాధాకరమన్నారు. సీ.ఎం సోదరులపైన సూసైడ్ నోట్ ఆధారంగా హత్య నేరం కేసు నమోదు చేయాలని కానీ పోలీసులు నామమాత్రపు కేసులు నమోదు చేసి తప్పించుకుంటున్నారని ఆయన అన్నారు. మరణ వాంగ్మూలం ఆధారంగా వారిపై భారతీయ న్యాయ సంహిత చట్టం ప్రకారం 108 సెక్షన్ కింద కేసు నమోదు చేయాలన్నారు. పోలీసులు కేసు నమోదు చేయకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని మృతునికి, తగిన న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యమంత్రి వద్ద హెూం శాఖ ఉందని స్వయంగా ముఖ్యమంత్రి సోదరుల పేరు మృతుడు రాసిన మరణ వాంగ్మూలం లో ఉంటే ఫిర్యాదు ఎవరికి చేయాలని టిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. ప్రభుత్వం పేదలను ఇబ్బంది పెట్టకుండా, ప్రజా సంక్షేమంపై దృష్టి పెట్టాలని ఆయన కోరారు. రాష్ట్ర డి.జి.పి కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ మృతి పై సమగ్రమైన విచారణ జరిపి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. మృతుని ఇంటి ముందు బాట ఇవ్వకుండా అవమానపరిచి, ఆత్మహత్యకు ప్రేరేపించడం వారి రాక్షసత్వానికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సింగం విజయ్ గౌడ్ కల్వకుర్తి మండల సర్పంచ్ ల సంఘం మాజీ అధ్యక్షులు ఎముక జంగయ్య, బీసీ సంక్షేమ సంఘం నాయకులు శ్రీనివాస్ యాదవ్, స్వేరో నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## శాఖాహారమే మానవుల ఆహారం ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం

### శ్రీమాన్ నారాయణ పిరమిడ్ ధ్యాన మందిరం వార్షికోత్సవం

సంస్థాన్ నారాయణపూర్ నవంబర్ 24:( వార్త మిర్రర్)నారాయణపూర్ మండల కేంద్రంలోశాకాహార ర్యాలీ నిర్వహిస్తున్న పిరమిడ్ ధ్యానులుశ్రీమాన్ నారాయణ పిరమిడ్ ధ్యాన మందిరం వార్షికోత్సవంలో పాల్గొన్న ధ్యానులు కార్తీక వనభోజనాలు చేస్తున్న పిరమిడ్ ధ్యానులునిత్య ధ్యానంతో శారీరక ఆరోగ్యం,మానసిక ప్రశాంతత,బుద్ధి సూక్ష్మత,ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని సంస్థాన్ నారాయణపురం లోని శ్రీమాన్ నారాయణ పిరమిడ్ ధ్యాన మందిరం వ్యవస్థాపకురాలు దేశిడి ప్రభావతి తెలిపారు.శ్రీమాన్ నారాయణ పిరమిడ్ ధ్యాన మందిరం వార్షికోత్సవం సందర్భంగా పెద్ద సంఖ్యలో వచ్చిన ధ్యానులు శాఖాహార ర్యాలీ ఆదివారం నిర్వహించారు.ధ్యాన మందిరం వద్ద సామూహికంగా ధ్యానం చేశారు.కార్తీక వనభోజనాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ,ప్రకృతి సహజంగా ఉండే విశ్వమయ ప్రాణశక్తి పిరమిడ్ ఆకారంలో ఎక్కువగా ఉంటుందని తెలిపారు.పిరమిడ్ లో కూర్చుని ధ్యానం చేస్తే శరీరంలోని 2 రెండు లక్షల 72 డెభై రెండు వేల నాడులు శుద్ధి అవుతాయని,పనిచేసే సామర్థ్యం,దీర్ఘాయుష్షు లభిస్తుందని వివరించారు.ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం మాంసం తినడం వల్ల 159 రోగాలు వస్తాయని గుర్తు చేశారు.జంతు వధ చేయడం మహా పాపమని తెలిపారు.ప్రతి ఒక్కరూ శాఖాహారులుగా మారాలని కోరారు.పిరమిడ్ ధ్యాన మందిరంలో ఉచితంగా ధ్యాన శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.వివిధ ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చిన ధ్యానులు తమ ధ్యాన అనుభవాలను వివరించారు.పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీస్ మూమెంట్ ప్రతినిధులు దేశిడీ నరేందర్ రెడ్డి,మల్లారెడ్డి,నాగార్జునసాగర్ లోని తిరుమలనాథ పిరమిడ్ వ్యవస్థాపకుడు సతీష్,చిట్యాల పిరమిడ్ వ్యవస్థాపకుడు కిరణ్ కుమార్ రెడ్డి,పున్న పాండు,కూకట్ పల్లి ధ్యానీ లక్ష్మి,పద్మాచారి బాలరాజు గోపాల్ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



## మార్కెట్ కమిటీ చైర్మన్ సన్మానించిన యాదవ సంఘాలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 24

జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం కు చెందిన మార్కెట్ కమిటీ చైర్మన్ గా యాదవ ముద్దుబిడ్డ మాదం వినోద్ కుమార్ ను నియమించిన సందర్భంగా జగిత్యాల జిల్లాలోని పలు మండలాల యాదవ సంఘాల తరపున రాయికల్ మండల కేంద్రంలో మాదం వినోద్ కుమార్ ను ఘనంగా సన్మానించారు.



## అయ్యప్ప స్వాముల మాల ధారణ

వార్త మిర్రర్ మల్లాపూర్ నవంబర్ 24 మల్లాపూర్ మండలం కొత్త దామరాజు పల్లి గ్రామానికి చెందిన పలువురు అయ్యప్ప స్వాములు ఆదివారం రోజున సౌడాల వినోద్ వినోద్ గురుస్వామి ఆధ్వర్యంలో 20 మంది స్వాములు అయ్యప్ప మాల ధారణ స్వీకరించారు. గురు స్వామి మాట్లాడుతూ ఈరోజు నుండి మకర జ్యోతి వరకు శ్రద్ధతో అయ్యప్ప భక్తి, భజన కార్యక్రమాలతో గడుపుతూ అయ్యప్పే సర్వస్వంగా భావించి చేసే ప్రతి కర్మ అయ్యప్పే చేయిస్తున్నాడని అనే భావనతో ఉంటామని మాలాధారణ స్వీకరించారు. మాలాధారణ స్వీకరించిన వారిలో గురు స్వాములు బట్టు రవి, నారాయణ, రామ్ రెడ్డి, సుధాకర్, శ్రీనివాస్, శ్రీధర్ సంతోష్ లతోపాటు పలువురు స్వాములు మాలధారణ స్వీకరించారు.



## కళాసమ్రాట్ ఎదునోజు నరసింహాచార్య సిద్ధాంతి ఘనంగా జయంతి వేడుకలు

### 11వ కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 24సిద్ధాంత కళాసమ్రాట్ ఎదునోజు నరసింహాచార్య సిద్ధాంతి జయంతి వేడుకలు చౌటుప్పల పట్టణం చందన పాఠశాలలో విపంచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది.ఎదునోజు నరసింహాచార్య జ్ఞాపకార్థం పంచాంగ సిద్ధాంతాలు డా.రథం మదనాచార్యులు, మునగాల యాదగిరి ఆచార్యులు ఇరువురికి 2024 వ సంవత్సరంకు పంచాంగ కేసరి పురస్కారం తో సన్మానించారు.ఈ కార్యక్రమానికి అందుజు నాగ భూషణము సభాధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా డా.ఎం.ఎన్ ఆచార్య వచ్చారు. ఆచార్య గారు ప్రసంగిస్తూ మానవ జీవితంలో జ్యోతిషం,వాస్తు, పంచాంగం ప్రభావం ఉందని,మానవ జీవితం లో సంఘటనలను ముందుగానే తెలుసుకొని కొన్నింటిని సరిదిద్దుకొని ముందుకు సాగవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు ఎదునోజు నరసింహాచారి గొప్ప సిద్ధాంతిగా తెలుగు సంస్కృత భాషలలో మంచి పాడిత్యం కలిగినవారని,సామాజిక సేవలో ముందుండే వారని కొనియాడారు. కార్యక్రమంలో పాల్గొన్న వారికి ప్రశంస పత్రాలు అందచేయడం జరిగింది 11వ కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు, విపంచి ఫౌండేషన్ చైర్మన్ అనుముల శ్రీనివాసు సమన్వకర్త కూరెళ్ళవెనర సింహాచారి,రాచకొండ వేణుకుమారాచార్యులు,నాగార్జున సత్య నారాయణ శర్మ,బడుగు శ్రీరాములు,పంతంగి మదనాచార్యులు,దాసోజు భిక్షమాచారి తదితరులు పాల్గొన్నారు..



## నిరంతరం ప్రజల పక్షాన నిలిచేది ఎర్రజెండా

పీ. ఏ.పల్లి నవంబర్ 24 వార్త మిర్రర్ :ప్రజలకు ఏ సమస్య వచ్చిన నిరంతరం వారి పక్షాన నిలబడి పోరాటాలు నిర్వహించేది ఎర్రజెండనని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ అన్నారు. ఆదివారం నాడు పీఏ పల్లి మండల కేంద్రంలో ఇంటింటికీ సిపిఎం కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా మహాసభలను జయప్రదం కోసం విరాళాల సేకరించారు.ఈ సందర్భంగా కంబాలపల్లి ఆనంద్ మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ఎప్పటికప్పుడు పాలకుల దృష్టికి తీసుకురావడంలో కమ్యూనిస్టులు నిరంతరం ముందుంటున్నారు డిసెంబర్ 2 3 4 తేదీలలో మిర్యాలగూడలో జరిగే జిల్లా మహాసభలకు జయప్రదానికి విరివిగా విరాళాలు ఇవ్వాలని ప్రజలను అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కంభంపాటి శంకర్ సిపిఎం పీఏ పల్లి మండల కార్యదర్శి కావలి కృష్ణయ్య మండల కమిటీ సభ్యులు ధర్మాపురం దేవయ్య సిహెచ్ సత్యనారాయణ బుర్రి విజయ్ తదితరులు పాల్గొన్నారు..



## ఘనంగా కమ్మ వారి కార్తీక మాస వన సమారాధన

కాప్రా,వార్త మిర్రర్,నవంబర్24:కాకతీయ యూత్ ఆద్వర్యంలో కాప్రా, దమ్మాయిగూడ, నాగారం గ్రామాల కమ్మ సామాజిక కుటుంబాలు సుమారు ఆరు వేల మంది ఒకే వేదిక మీదికి వచ్చి అందరు ఆప్యాయంగా ఒకరిని ఒకరు పలకరించుకుంటూ వన భోజనాలు చేసి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి గుడివాడ యం.యల్.ఎ వెనిగండ్ల రాము,కనక మెడల రవీంద్ర కుమార్,టీ.టీ.డీ బోర్డ్ మెంబర్ నాన్నూరి నర్సిరెడ్డి,బి.జె.పి మహిళా నాయకురాలు కొల్లి మాధవి,శేరులింగంపల్లి యం.యల్.ఎ అరేక పూడి గాంధీ,ఉప్పల్ యం.ఎల్.ఎ బండారి లక్షమారెడ్డి,మన్నె సుబ్రమణ్యం,కొత్త రామారావు,టీ.జి.కె మూర్తి బ్రహ్మం చౌదరి,యన్ సాంబశివరావు,ఉప్పలపాటి మదు,యడ్ల పాపారావు,వీరభద్రరావు,నేరుకొండ సతీష్ బాబు, వాసు సాంబశివరావు,ప్రసాద్ శరత్ చంద్ర,వెంకటేశ్వరరావు,సాయి,రామ్మోహన్ రావు, రామకృష్ణ,మేక ప్రసాద్,అమర్,కుమార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయం లో అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదానం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 24

చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయం లో 4వ రోజు అన్నదానం కార్యక్రమం నిర్వహించిన దంపతులు ఎర్వ సురేష్ రమ్య శ్రీ దంపతులు వారి కుమారులు భార్గవ్ రాం, ధన దీపేష్,కుమార్తె సుజని అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వారి కుటుంబానికి అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలు ప్రసాదించాలి అని అయ్యప్పస్వామిని స్వాములు మనసారా కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో అన్నదానం నిర్వకులు తూర్పునూరి నరసింహ గౌడ్,సన్నిధానం గురుస్వాములు చెవగొని మహేష్ గౌడ్,ఐతగొని శ్రీను గౌడ్,బత్తుల మల్లేష్ గౌడ్,పోల్దాస్ రాజు, కళ్లెం నాగరాజు గౌడ్, మరగొని గణేష్ గౌడ్,మేకల అనిల్, పబ్బు శ్రీకాంత్ గౌడ్,ఉప్పునూతల నర్సింహ, మీసాల శ్రీకాంత్, జగన్, చెరకు రాకేష్ గౌడ్, మార్గం శేఖర్, చప్పిడి శేకర్ రెడ్డి,శివ,గంట నరేందర్ సాగర్, చెవగోని శ్రవణ్,శ్రీకాంత్, గుండు రాజు, తదితరులు పాల్గొన్నారు..

# స్థానిక ఎన్నికలు ఇప్పట్లో లేనట్టే.

- ఇంకా పూర్తికాని బీసీ కమిషన్ అభిప్రాయ సేకరణ
- కొనసాగుతున్న డెడికేటెడ్ కమిషన్ సమావేశాలు
- కులగణన సర్వేకు న్యాయపరమైన చిక్కులు
- మహారాష్ట్ర ఓటమి నేపథ్యంలో వెనకడుగు

**ప్రతికూల ఫలితాలు వస్తాయనే ఆందోళన**





కల్వకుర్తి నవంబర్ 24 వార్త మిర్రర్ ప్రతినిధి:-వచ్చే నెలాఖరులోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని సర్కారు ఘంటాపథంగా చెప్తున్నా.. క్షేత్రస్థాయిలో పరిస్థితులు భిన్నంగా కనిపిస్తున్నాయి. ఇటీవల ప్రభుత్వం వేసిన డెడికేటెడ్ కమిషన్ సమావేశాలు కొనసాగుతుండటం, కులగణన సర్వే ఇప్పట్లో పూర్తయ్యే అవకాశం లేకపోవడం, బీసీ కమిషన్ అభిప్రాయ సేకరణ కూడా గడువులోగా పూర్తయ్యేలా కనిపించకపోవటంతో ఎన్నికల వాయిదా అనివార్యంగా కనిపిస్తున్నది. మహారాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్‌కు జరిగిన ఘోర పరాభవ భయంతో ఇప్పట్లో స్థానిక ఎన్నికలకు వెళ్లకపోవడమే ఉత్తమమని కొందరు మంత్రులు, పార్టీ ముఖ్యులు వారిస్తున్నట్టు తెలిసింది.తప్పని పరిస్థితుల్లో డెడికేటెడ్ కమిషన్‌స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని చెప్పిన కాం గ్రెస్..ఈ దిశగా చర్యలు చేపట్టలేదు. ఓ దశలో రిజర్వేషన్లు ఇవ్వకుండానే పాత విధానంలోనే ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది. బీసీ వర్గాల మంత్రులు, ఎమ్మెల్యేలు అభ్యంతరం చెప్పడంతో పాటు బీసీ సంఘాల నేతలు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇది బలహీనవర్గాలను మోసం చేయడమేనని ఆగ్రహం వ్యక్తంచేశారు. హైకోర్టులోనూ పిటిషన్లు వేశారు. కోర్టు కూడా రిజర్వేషన్ల అమలుపై ప్రభుత్వం చిత్తశుద్ధిని శంకించడంతో ఎన్నికల నిర్వహణ కు వెనుకడుగు వేసింది. ఈ క్రమంలో బీసీ రిజర్వేషన్లు తేల్చిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పింది. బీసీ కమిషన్‌నే డెడికేటెడ్ కమిషన్‌గా గుర్తించాలని కోర్టు దృష్టికి తీసుకెళ్లగా అంగీకరించలేదు. తప్పనిసరి పరిస్థితుల్లో నవంబర్ 4న డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటుచేస్తూ ఉత్తర్వులు జారీచేసింది. ప్రస్తుతం కమిషన్ జిల్లాల్లో పర్యటిస్తూ వివరాలు సేకరిస్తున్నది. పూర్తిచేసి సర్కారుకు నివేదిక అందించాలంటే మరో నెల రోజులు పట్టవచ్చని అధికారులు చెప్తున్నారు. కోర్టులో కులగణన సర్వే చెల్లుబాటు డౌటే!ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బీసీ రిజర్వేషన్ల అమలుతోపాటు సామాజిక వర్గాల లెక్క తేల్చాలని కాంగ్రెస్ నిర్ణయించింది. ఇందులో భాగంగా నవంబర్ 6 నుంచి కులగణనను ప్రారంభించింది. ఈ నెలాఖరులోగా పూర్తిచేయాలని అధికారులకు నిర్దేశించింది. సర్వే ఆశించిన మేర ముందుకుసాగడం లేదు. ఇంటింటికి వెళ్లి వివరాల సేకరణ పూర్తి చేయాలంటే మరో 10 రోజులకుపైగా పట్టే అవకాశమున్నది. సేకరణ పూర్తయినా ఆన్‌లైన్ చేసేందుకు మరో 20 రోజులు గడువు అవసరమని అధికారులు చెప్తున్నారు. ఈ ప్రక్రియ పూర్తయినా కోర్టులో నిలిచే అవకాశం లేదని న్యా యనిపుణులు అభిప్రాయపడుతున్నారు. కులగణనచేసే అధికారం రాష్ట్రాలకు లేదని పేర్కొంటున్నారు. సుప్రీం కోర్టు నిర్దేశించిన మేరకు ట్రిపుల్ టెస్ట్ పాస్ కావాల్సి ఉంటుందని చెప్తున్నారు. గతంలో మహారాష్ట్ర, కర్ణాటక, బీహార్‌లోనూ కులగణన చేపట్టినా కేంద్రం ఒప్పుకోలేదని ఉదహరిస్తున్నారు. రాష్ట్రంలోనూ కులగణన సర్వే కోర్టులో చెల్లుబాటయ్యే పరిస్థితి ఉండదని విస్పష్టంగా చెప్తున్నారు.మహారాష్ట్రలో పరాభవంతో వెనుకడుగు..మహారాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోర పరాభవంతో తెలంగాణలో స్థానిక ఎన్నికలపైనా ఆ ప్రభావం పడుతుందని భావించిన పలువురు మంత్రులు, పార్టీ ముఖ్యులు ఇప్పట్లో ఎన్నికలు వద్దని వారిస్తున్నట్టు తెలిసింది. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పెద్దలతోపాటు సీఎం రేవంత్, పలువురు మంత్రులు తెలంగాణలో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నామని ఊదరగొట్టినా అక్కడి జనం నమ్మలేదు. ఇక్కడా రేవంత్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలులో విఫలమైంది. నిధుల కొరతను సాకుగా చూపుతూ పథకాలన్నీ పక్కనబెడుతున్నది. ఇలాంటి పరిస్థితుల్లో ఎన్నికలకు వెళ్లడం అంతమంచిది కాదని పార్టీ నా యకులు అభిప్రాయపడుతున్నారు. స్థానిక ఎన్నికలు నిర్వహించి లేని తలనొప్పిని తెచ్చుకోవడం ఎందుకని యోచిస్తున్నట్టు తెలిసింది.

# విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ స్టీల్ ప్లాంట్ కోసం మోడీ ప్రకటన చేయాలి



విశాఖపట్నం వార్త మిర్రర్ విశాఖ నగరానికి కాక ఆంధ్ర రాష్ట్రానికి మణిహారం గా ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకుంటున్నామన్న ప్రకటనను మోడీ విశాఖ పర్యటనలో భాగంగా చేయాలని రాష్ట్ర సిఐటియు ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగరావు డిమాండ్ చేశారు. నేడు విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ, విశాఖ ప్రజాసంఘాలు, కార్మిక సంఘాలు, మహిళా సంఘాలు, రైతు సంఘాల ఆధ్వర్యంలో పాత గాజువాక నుండి కొత్త గాజువాక మరల కొత్త గాజువాక నుండి పాత గాజువాక కూడలి వరకు పాదయాత్ర నిర్వహించారు. దీనిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా పెద్ద ఎత్తున నినదించారు. అనంతరం పాత గాజువాక కూడలిలో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర సిఐటియు ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగ రావు మాట్లాడుతూ ప్రభుత్వ అండతో దేశాన్ని కబలిస్తున్న కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలను మరింత ఉధృతం చేయాలని ఆయన వివరించారు. దేశ ప్రతిష్టను దెబ్బతీసిన అదాని పై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తూ తగు చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలకు స్వస్తి పలకకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని ఆయన హెచ్చరించారు. అలాగే విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న మహోన్నత ఉద్యమాన్ని పరిగణలోకి తీసుకొని ప్రధాని మోడీ పర్యటన లో సానుకూల నిర్ణయం తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ డి ఆదినారాయణ, మంత్రి రాజశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలతో కర్మాగారాన్ని, కార్మికులకు పై ఆర్థిక ఆంక్షలను తక్షణం విరమించుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు కేంద్రంపై ఒత్తిడి చేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర అభివృద్ధి తో పాటు ఈ ప్రాంత అభివృద్ధిని ఆకాంక్షించే ప్రతి ఒక్కరూ విశాఖ ఉక్కు ప్రభుత్వ రంగంలో కొనసాగించే ఉద్యమానికి మద్దతిస్తున్నారని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. దేశ సంపదను సృష్టిస్తున్న కార్మిక కర్షక లపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలను మరింత బలోపేతం చేస్తామని వారు స్పష్టం చేశారు. ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక వ్యతిరేక విధానాల విరమించుకోకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని వారు హెచ్చరించారు. ప్రజా సంఘాల ప్రతినిధులు పల్లా చిన్న తల్లి, మణీ, రైతు సంఘం నాయకులు ఈశ్వర్, రెడ్డి వెంకటరావు, కుమార మంగళం, రాంబాబు, విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు విళ్ళ రామ్మోహన్ కుమార్, సిహెచ్ సన్యాసిరావు, వరసాల శ్రీనివాస్, డి సురేష్ బాబు తదితరులు మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలు మార్చుకోకుంటే ప్రజలు తగిన సమయంలో బుద్ధి చెబుతారని వారు వివరించారు. కార్మిక, కర్షక, ప్రజా అనుకూల నిర్ణయాలను పాలకులు తీసుకునే విధంగా ఐక్య పోరాటాలతో ప్రతిఘటిస్తామని వారు అన్నారు. ఈ సభకు అధ్యక్ష వర్గంగా విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు జె అయోధ్యరామ్, కె ఎస్ ఎన్ రావు, నీరుకొండ రామచంద్రరావు, యు రామస్వామి, జె రామకృష్ణ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు ఎం రామారావు, కె ఎం శ్రీనివాస్, కారు రమణ, మసేన్ రావు, డివి రమణారెడ్డి, బొడ్డు పైడిరాజు, కరణం సత్యారావు, పుల్లారావు, రమణమూర్తి, వి ప్రసాద్, రాజా, నమ్మి రమణ, తదితరులతోపాటు అధిక సంఖ్యలో మహిళలు, వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు, స్టీల్ ఉద్యోగుల చిన్నారులు, స్టీల్ కాంట్రాక్ట్ కార్మికుల ప్రతినిధులు, అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు. వి ప్రసాద్ కార్యదర్శిజి

# విశాలాంధ్ర ప్రచరణ పుస్తకాల పఠనంతోనే విజ్ఞానం కలుగుతుందని



విశాఖపట్నం వార్త మిర్రర్ విశాలాంధ్ర ప్రచరణ పుస్తకాల పఠనంతోనే విజ్ఞానం కలుగుతుందని ఆంధ్ర యూనివర్సిటీ పూర్వపు వైస్ ఛాన్స్ లర్ , ప్రస్తుత సెంచూరియన్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ జి ఎస్ ఎన్ రాజు అన్నారు. ఆదివారం ఉదయం విశాఖ టర్నర్ సత్రం విశాలాంధ్ర పుస్తక మహోత్సవం ప్రాంగణంలో పుస్తక ప్రదర్శనను విశాలాంధ్ర విజ్ఞాన సమితి చైర్మన్ ముప్పాళ్ళ నాగేశ్వరరావు తో కలిసి సందర్శించారు. ముందుగా ఈ పుస్తక ప్రదర్శనకు విచ్చేసిన ఆచార్య జిఎస్ఎన్ రాజుకు విశాలాంధ్ర విజ్ఞాన సమితి చైర్మన్ ముప్పాళ్ళ నాగేశ్వరరావు పుష్పగుచ్ఛ%శీ% తో స్వాగతం పలికారు. అనంతరం పుస్తక ప్రదర్శన సముదాయాన్ని సందర్శించారు. అనేక పుస్తకాలపై విశ్లేషణ చేశారు.ఈ సందర్భంగా ఆచార్య జిఎస్ఎన్ రాజు మాట్లాడుతూ మంచి పుస్తకాలు దొరికే చోటు విశాలాంధ్ర అని ఎవరు అడిగినా చెబుతారు అన్నారు. నేటికీ విజ్ఞానం అందుబాటులో ఉందంటే విశాలాంధ్ర విజ్ఞాన సమితి ఆధ్వర్యంలో అనేక రకాల పుస్తకాలు ఒకే చోట పెట్టి , తెలుగు రాష్ట్రాల్లో విజ్ఞానాన్ని అందిస్తున్న ఏకైక సంస్థ విశాలాంధ్ర అని , సామాజిక, సాహిత్య రంగాలపై అంకితభావంతో విశాలాంధ్ర నేటికీ అనేక ప్రాంతాల్లో పుస్తక ప్రదర్శనలు పెట్టి, పుస్తక ప్రియులకు చేరువై ఎనలేని కృషి చేస్తుందని డాక్టర్ జిఎస్ఎన్ రాజు కొనియాడారు. అన్ని రకాల పుస్తకాలను ఒక చోట చేర్చి, డిజిటల్ రంగం దూసుకుపోతున్నప్పటికీ , పుస్తకాలకు ఆదరణ తగ్గలేదని చాటి చెప్పాలా విశాలాంధ్ర చేస్తున్న అభినందనీయమని విశాలాంధ్ర విజ్ఞాన సమితి చైర్మన్ ముప్పాళ్ళ నాగేశ్వరరావు ని రాజు అభినందించారు. ఈ సందర్భంగా విశాలాంధ్ర విజ్ఞాన సమితి చైర్మన్ ముప్పాళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ సాహిత్యం తోపాటు అన్ని రకాల పుస్తకాలను ఒకే చోట పెట్టి, ఎగ్జిబిషన్ ద్వారా ప్రజలకు మరింత చేరువు కావాలని విశాలాంధ్ర ఈ ప్రదర్శన నిర్వహిస్తుందన్నారు. విశాలాంధ్ర పుస్తక ప్రదర్శన కు రాష్ట్రంలో ఆదరణ తగ్గలేదు అన్నారు. ఈ కార్యక్రమంలో డిహెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు జెవి ప్రభాకర్, అరసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పల అప్పలరాజు, అరసం కార్యదర్శి సి ఎస్ క్షేత్ర పాల్, సభ్యులు బొట్టా అప్పారావు , విశాలాంధ్ర దినపత్రిక విశాఖ ఎడిషన్ మేనేజర్ సనపల నరసింహులు, విశాలాంధ్ర బుక్ హౌస్ మేనేజర్ పిఏ రాజు తదితరులు పాల్గొన్నారు.



### లాలాగూడ రైల్వే మిక్స్‌ హై స్కూల్లో అంతర్ జిల్లా బాక్సింగ్ పోటీలు ప్రారంభం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 25.

లాలాగూడలోని రైల్వే మిక్స్ హైస్కూల్ ఆవరణలో ఆదివారం హైదరాబాద్‌జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆండర్ 19 బాయ్స్ ఆండ్ గర్ల్స్ అంతర్ జిల్లా స్టేట్ లెవెల్ బాక్సింగ్ పోటీలు-2024-25ను నిర్వహించారు. అండర్ 14, అండర్ 19 విభాగాల్లో తెలంగాణలోని 8 జిల్లాల నుంచి 81 మంది బాక్సింగ్ క్రీడాకారులు హాజరయ్యారు. ఈ పోటీల్లో విజయం సాధించిన వారు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధిస్తారని నిర్వాహకులు తెలిపారు. ఈ లాంటి పోటీలతో బాక్సింగ్ పట్ల విద్యార్థులు ప్రోత్సాహం లభిస్తుంది. ఈ పోటీల్లో కేఆర్ స్వప్నిల్ అండర్ 17 వెయిట్ 44 నుంచి 46 కేటగిరీలో గోల్డ్ మెడల్ సాధించారు. ఎద్దు ఎన్ నీరవ్ 30 32 విభాగంలో గోల్డ్ మెడల్ సాధించారు. వీరు ఐవి రావు బాక్సింగ్ క్లబ్లో, కోచ్లు సత్యానారాయణ, ఎస్ జి. నరేందర్ల మార్గదర్శకత్వంలో శిక్షణ తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో హెచ్ఐఎఫ్ జక్కయ్య, ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొన్నారు.



### పదవి విరమణ పొందిన ఆర్మీ సుబేదార్ కె ఆర్ శ్రీనివాసు కి సన్మానం

వార్త మిర్రర్, మల్కాజిగిరి :

ఆర్మీలో చేరి దేశానికి సేవ చేయడం గొప్ప విషయమని ప్రముఖ సంఘ సేవకులు పవన్ కుమార్, కార్తీక్ పేర్కొన్నారు. ఇండియన్ ఆర్మీలో సుబేదార్ గా విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన కేఆర్ శ్రీనివాస్ ని ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1994 నుండి 2024 వరకు వివిధ హోదాలలో విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన శ్రీనివాస్ సేవలను కొనియాడారు. అంకితభావంతో పనిచేసిన ఆయన శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని కోరారు కార్యక్రమంలో నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.



## వీరశైవుల అభ్యున్నతికి తోడ్పడుతా:ఎమ్మెల్యే బండారి

కాప్రా,వార్త మిర్రర్,నవంబర్ 24:కాప్రా వీర శైవ సమాజం అధ్యక్షులు ప్యాట జ్ఞానేశ్వర్,గౌరవ అధ్యక్షులు యావపురం విశ్వనాథం ఆధ్వర్యంలో కార్తీక మాస వనభోజన సమారాధన అత్యంత భక్తిశ్రద్ధలతో ఆదివారం వాసవి శివానగర్లోని వాసవి కన్యకా పరమేశ్వరి శివాలయంలో నిర్వహించారు, ఉదయం ఆలయంలో పూజలు,శివాభిషేకం నిర్వహించి సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా పిల్లలతో భక్తి పాటలు,మ్యాజిక్ షో,భజన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అతిథులుగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు, సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరశైవుల అభ్యున్నతికి తోడ్పడతానన్నారు, చదువుకునే విద్యార్థినీ విద్యార్థులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు.వీరశైవులకు సామాజిక భవనం నిర్మించేందుకు సహకరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలోమాజీ కార్పొరేటర్ పావని,మాజీ కౌన్సిలర్ రాముల యాదవ్,చర్లపల్లి కాలనీల సమైక్య అధ్యక్షుడు ఎంపల్లి  పద్మా రెడ్డి,కాంగ్రెస్ నాయకులు గడ్డం ప్రసాద్,కంటెస్టెంట్ కార్పొరేటర్ మెమూరి మహేష్ గౌడ్,బిజెపి నాయకులు మర్రి మోహన్ రెడ్డి,రమేష్ యాదవ్,సహస్ర లింగేశ్వర ఆలయం అభివృద్ధి కమిటీ మెంబర్ శివ,ఎంఈఓ శశి కుమార్,కొప్పునూరు రాజేష్,సమాజం ప్రధాన కార్యదర్శి గంగా ఈశ్వరయ్య, కత్తి శివానంద్,మస్కరి శివ,జంగం శంభు లింగం, సిద్దేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## సమస్యల కోసం ఒక్కటయ్యాం-పరిష్కారమే సీసీఎస్ లక్ష్యం

కాప్రా,వార్త మిర్రర్,నవంబర్ 24:చర్లపల్లి డివిజన్ పరిధిలోని కాలనీ సంక్షేమ సంఘాలతో సీసీఎస్  సమావేశం ఆదివారం నిర్వహించారు.గడిచిన నాలుగేళ్లుగా చర్లపల్లి కాలనీల సమాఖ్య(సీసీఎస్) పేరుతో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా అధికారులు,ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తుంది.డివిజన్ పరిధిలోని కాలనీ సంఘాల సభ్యులు ఒక్కటై సీసీఎస్ వేదికను ఆదివారం శివసాయినగర్ కాలనీలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.చర్లపల్లి కాలనీ సంక్షేమసంఘం పేరుతో అధికారికంగా జనం సమస్యలను వెలుగులోకి తీసుకొస్తూ పరిష్కారానికి బాటలు వేయబోతున్నారు.ఈక్రమంలో సీసీఎస్ గ్రూప్లో ప్రజలు ఎదుర్కొనే ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కోరితే బెదిరింపులకు సైతం పాల్పడ్డారనే అభిప్రాయాలను సమావేశంలో వాపోయారు.ఇకపై బెదిరింపులు,అడ్డంకులు ఎదురైనా సమస్యలు పరిష్కారం చూపే వరకు సీసీఎస్ ఐక్యత, పోరాటం ఆగేది లేదన్నారు. చర్లపల్లి కాలనీల సమాఖ్య కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవం:చర్లపల్లి కాలనీల సమాఖ్య అధ్యక్షునిగా ఎంపల్లి పద్మారెడ్డి,ఉపాధ్యక్షులుగా సురకంటి సత్తిరెడ్డి,గంప కృష్ణ,శ్రీనివాస్ నాయక్,కటుకూరి బుచ్చిరెడ్డి,ప్రధాన కార్యదర్శి ఈగ ఉమారాణి,కోశాధికారి సింగిరెడ్డి నరసింహారెడ్డి,సంయుక్త కార్యదర్శులుగా వెంకట నరసింహారెడ్డి,యావపురం రవి,సారా వినోద్ కార్యవర్గం సభ్యులుగా లంక దాసరి సుధాకర్,పెంటేష్ లు ఎన్నికయ్యారు.



## వాలీబాల్ విజేతలకు
## బహుమతులు ప్రదానం ఎమ్మెల్యే సంజయ్ కుమార్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 24

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో అల్లీపూర్ వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంటు ముగింపు కార్యక్రమంలో అల్లీపూర్ లో జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్, ఎంఎల్సి జీవన్ రెడ్డి పాల్గొని ఫైనల్ మ్యాచ్ ను తిలకించారు. అనంతరం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ విన్నర్  జగిత్యాల పోలీస్ టీమ్, రన్నర్ కోరుట్ల టీమ్ లను అభినందించి, బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ రాజలింగం, కార్యక్రమ నిర్వాహకులు తిరుపతి రెడ్డి, నాయకులు యంఎ ముకీద్, సి ఐ కృష్ణ రెడ్డి, ఎస్ ఐ సుధీర్, జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, వేల్పుల ప్రవీణ్, జాన గోపి, తిరుపతి గౌడ్, లోకిని రాజేందర్, భోగనర్సయ్య, రఘు, అమన్, మురళీ, లవన్, శ్రీనివాస్,గ్రామ యువకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## పిరమిడ్ ధ్యానంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర సభ్యులు

దేవరకొండ నవంబర్ 24 వార్త మిర్రర్ :ప్రశాంతత, ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, ఆత్మవిశ్వాసం, ఆత్మైస్థైర్యం, శరీరంలో రోగ నిరోధకశక్తి పెరుగుతాయి అని ధ్యానంతో మనిషిలో ఆందోళన, ఆవేశం, మూర?త్వం లాంటివి దూరమవుతాయి అని లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ప్రెసిడెంట్ శివ పార్వతి అన్నారు. దేవరకొండ లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ఆధ్వర్యంలో ఆదివారం నాడు నాగార్జునసాగర్ (కృష్ణా) నదిలో లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర సభ్యులు ఉదయం కాల స్నానం ఆచరించి కార్తీకదీపాలను నదిలో విడిచిపెట్టారు. అనంతరం హాలియా పరిసర ప్రాంతాల్లో పిరమిడ్ ధ్యాన మందిరంలో నక్షత్ర వనంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర సభ్యులు ధ్యానం చేశారు. అనంతరం ప్రెసిడెంట్ శివ పార్వతి మాట్లాడుతూ పిరమిడ్ ధ్యానంతో ఎంతో శక్తి సాధారణ ధ్యానం కన్నా పిరమిడ్ ధ్యానానికి ఎన్నో రట్టు శక్తి ఉంటుందని పిరమిడ్ కింద పిరమిడ్ లోపల కూర్చుని ధ్యానం చేయాలని ఆమె తెలిపారు. పిరమిడ్ లోని విశ్వశక్తిని ఆకర్షిస్తుందని ఇది శాస్త్రీయంగా రుజువైందని పిరమిడ్ మాస్టర్లే తెలిపారని ఆమె అన్నారు. ప్రపంచవ్యాప్తంగా పిరమిడ్ ధ్యానానికి ఒక ప్రత్యేక ప్రాధాన్యం ఉందని ఆమె తెలియజేశారు. అనంతరం చార్టెడ్ ప్రెసిడెంట్ పున్న శైలజ కుమారుడు యశ్వంత్ పుట్టినరోజు సందర్భంగా సహస్ర సభ్యులకు పిరమిడ్ ధ్యాన కేంద్రంలో అల్పాహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ట్రెజరర్ మిరియాల మధుబాల డిసి పగిడిమర్రి రాధా రాణి డిసి మోర శ్రీదేవి నారని బాలమని పుష్ప పిరమిడ్ ధ్యాన కేంద్రం లక్ష్మి శిరందాసు సుదర్శన్ పిరమిడ్ ధ్యాన కేంద్ర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### పడమటిపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం

### గురువులను సత్కరించిన2000-2001 పదవ తరగతి పూర్వవిద్యార్థులు

దేవరకొండ నవంబర్ 24 వార్త మిర్రర్ ::ప్రతి ఒక్కరి జీవితంలొ స్నేహితుల పాత్ర కీలకం ఆట పాటలు, చిలిపి పనులు కష్టం, సుఖం ఇలా ఏదైనా కాని మన వెన్నంటే ఉండి నేనున్నాను అంటూ ధైర్యం చెప్పేదే ఒక స్నేహం. విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాల ప్రాంగణంలో అడుగు పెడుతూనే హెూదాలను మరిచి ఒకరినొకరు ఆత్మీయంగా పలకరిస్తూ ఆప్యాయంగా ఒకరు నొకరు హత్తుకుంటూ యోగ క్షేమాలు తెలుసుకుంటూ అత్యంత వైభవంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. దేవరకొండ మండలం పడమటి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000-01 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మనం మనబడి ఫౌండేషన్ సభ్యుల ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారికి విద్యాబుద్ధులు నేర్పిన గురువులు పల్ల వెంకట్ రెడ్డి నలమాద నారాయణరెడ్డి నాగవరం తిరుపతిరావు ముదిరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి గుండా కృష్ణమూర్తి ఎస్.సుందర్ రాజు ఎం.సురేష్ బాబు అధ్యాపకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ రెండు దశబ్దాల తర్వాత ఎక్కడెక్కడికో వెళ్ళిన వారు కొందరు, ఎక్కడెక్కడో స్థిర పడిన వారు కొందరు, ఉద్యోగాల్లో కొందరు, సహదర్మచరినిలుగా కొందరు, వివిధ స్తితుల్లో జీవిస్తూ తమ మిత్రులను కలవాలనే కలంపులో ఆనాటి విద్యార్థులైన కొంత మంది విద్యార్థులకు ఆలోచన కలిగింది. ఈ సమ్మేళనంలో తమ గురువుల బోధనలు తమ కుటుంబ పరిస్థితులు నాటి చిలిపి చేష్టలను క్రమశిక్షణ పేరుతో గురువుల దండనలు తలుచుకుంటూ సాగిన పూర్వ విద్యార్థుల ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. అనంతరం పూర్వ విద్యార్థులు ఆట పాటలు, చిలిపి పనులు కష్టం, సుఖం



ఇలా ఏదైనా కాని మన వెన్నంటే ఉండి నేనున్నాను అంటూ ధైర్యం చెప్పేదే ఒక స్నేహం. ఆనందం, బాల్యం, స్మృతులు, కరచాలనాలు, చెమ్మగిల్లిన కళ్ళతో అలింగనాలు గురువుల మందలింపులు తలుచుకుంటూ ఒకసారి వయస్సు మరచి పోయి చిన్న పిల్లల కేరింతలతో ఆడి పాడారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన గురువులను శాలువాలతో సత్కరించి మెమొంటోలను అందజేశారు. ఈ సమ్మేళనం లో భాగంగా తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధి కొరకు 2000-2001 బ్యాచ్ తరపున 50,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మాస్న శివకుమార్, కే.చిరంజీవి,డిపి యాదయ్య పబ్బు శ్రీను,పి.సైదులు, దేప తిరుపతిరెడ్డి, పోలవిష్ణు, నేనావత్ రవి, జి.లలిత,సరిత, రాణి,శ్రీలత, కల్పన తదితరులు పాల్గొన్నారు.

# ఈ వాచ్‌ను చేతికి కాదు వేలికి పెట్టుకోవాలి.. క్యాసియో నుంచి నయా రింగ్ వాచ్

సాధారణంగా వాచీలను చేతి మణికట్టుపై పెట్టుకుంటాం. దాని వల్ల టైమ్ చూసుకోవడానికి అనుకూలంగా ఉండడంతో పాటు చేతికి అందం వస్తుంది. పూర్వకాలం నుంచి అందరూ ఇదే విధానం పాటిస్తున్నారు. అయితే మారుతున్న కాలానికి అనుగుణంగా వాచీలు కొత్త రూపాన్ని సంతరించుకుంటున్నాయి. మరింత స్టార్ట్ గా తయారవుతున్నాయి.గతంలో చేతి వాచీలకు ఎంతో డిమాండ్ ఉండేది. ఆ తర్వాత స్మార్ట్ వాచ్ లకు విపరీతమైన ఆదరణ లభించింది. వాటిలో సమయంతో పాటు వ్యాయామం, ఆరోగ్యానికి సంబంధించిన అనేక ఫీచర్లు ఉంటున్నాయి. ఇప్పుడు వాచీలు మరింత స్టార్ట్ రూపాన్ని సంతరించుకుంటున్నాయి. కేవలం అంగుళం వెడల్పుతో ఉండే రింగ్ వాచీలు వస్తున్నాయి. వీటికి చేతి వేలికి ధరించేలా తయారు చేశారు. జపాన్ కు చెందిన ప్రముఖ వాచీల తయారీ సంస్థ క్యాసియో తన 50వ వార్షికోత్సవం సందర్భంగా రింగ్ వాచీని ఆవిష్కరించింది. వీటికి చేతి మణికట్టుపై కాకుండా చేతి వేలికి ధరించాలి. సీఆర్ డబ్ల్యూ- 001-1జేఆర్ పేరుతో ఆవిష్కరించిన రింగ్ వాచీ ఎంతో ఆకట్టుకుంటుంది. చేతి వేలికి ఉంగరం మాదిరిగా కొత్త లుక్ ను అందిస్తోంది. దీని బరువు కేవలం 16 గ్రాములే. దీని ద్వారా రెండు జోన్లలో టైమ్ తెలుసుకోవచ్చు. అలాగే వివిధ తేదీలను ట్రాక్ చేసుకోవచ్చు. అలారంతో పాటు స్టాప్ వాచ్ ఫీచర్ కలిగింది. నాణ్యమైన స్లెయిన్ లెస్ స్టీల్ తో దీన్ని తయారు చేశారు .క్యాసియో కంపెనీ తన 50 ఏళ్ల అనుభవాన్ని ఉపయోగించి కొత్త రింగ్ వాచీని తయారు చేసింది. డిజిటల్ వాచీల తయారీలో పేరు గాంచిన ఈ కంపెనీ మరో వినూత్న ఆవిష్కరణ చేసింది. ఉంగరానికి స్మార్ట్ వాచీని కలిపి కొత్త ప్రయోగం చేసింది. డిజైన్ విషయంలో ఎక్కడా రాజీ పడలేదు. అతి తక్కువ బరువుతో మన్నికైన వాచీని తయారు చేసి కొత్త ఫ్యాషన్ కు తెరతీసింది. స్టెయిన్ లెస్ స్టీల్ బాడీ, 15 గ్రాముల బరువు, వాటర్ ప్రూఫ్, రెట్రో ఎల్ఈడీ డిస్ ప్లే తదితర ఫీచర్లు ఉన్నాయి. రింగ్ వాచీలో మూడు ఫిజికల్ బటన్లు ఉంటాయి. వీటి ద్వారా టైమ్ ను సెట్ చేసుకోవచ్చు. చీకటిలో కూడా టైమ్ చూసుకునేందుకు వీలుగా లైట్ ఏర్పాటు చేశారు. అయితే దీనిలో అలారం మోగినప్పుడు సౌండ్ రాదు. కేవలం లైట్ మాత్రమే ఫ్లాష్ అవుతుంది. అలాగే స్లీప్ ట్రాకింగ్, హార్ట్ బీట్, బ్లడ్ ఆక్సిజన్ లెవల్ మానిటరింగ్, ఫిట్ నెస్ ట్రాకింగ్ తదితర ఫీచర్లు లేవు.క్యాసియో 50వ వార్షికోత్సవం సందర్భంగా రూపొందించిన ఈ వాచీ డిసెంబర్ నుంచి మార్కెట్ లో అందుబాటులో ఉంటుంది. జపాన్ లో దీని ధర 19,800 యెన్ గా నిర్ణయించారు. మన కరెన్సీలో దాదాపు రూ.10,810 వరకూ ఉంటుంది. వాచీలోని బ్యాటరీని



రే ప్లేస్ బుల్ చేసుకోవచ్చు. దాదాపు రెండేళ్ల పాటు ఎలాంటి ఇబ్బంది లేకుండా పనిచేస్తుంది.

# సిఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా మిల్లెట్ మేళా

కాప్రా,వార్త మిర్రర్,నవంబర్ 24:హైదరాబాద్లోని సిఐఎస్ఎఫ్ యూనిట్లో మిల్లెట్స్ మేళా కమ్ కల్చరల్ ప్రోగ్రామ్ ను రెండు రోజులపాటు విజయవంతంగా నిర్వహించారు.మిల్లెట్ల యొక్క పోషక,ఆరోగ్య ప్రయోజనాల గురించి అవగాహన పెంచడం,రోజువారీ ఆహారంలో వాటిని చేర్చడాన్ని ప్రోత్సహించడం మరియు వాటి సాంస్కృతిక,వ్యవసాయ ప్రాముఖ్యతను హైలైట్ చేయడం ఈ కార్యక్రమం లక్ష్యమనీ నిర్వహకులు తెలిపారు.కార్యక్రమంలో మిల్లెట్ స్టాల్స్,వివిధ రకాల మిల్లెట్ ఆధారిత ఆహార ఉత్పత్తులు,వంటకాలను ప్రదర్శించారు. సందర్శకులు స్థిరమైన పోషణను సాధించడంలో పాత్ర గురించి తెలుసుకోవడానికి వీలు కల్పించారు.డిజిటల్ యుగంలో సురక్షితంగా ఉండటానికి ఉత్తమ పద్ధతులపై హాజరైన వారికి అవగాహన కల్పించడానికి సైబర్ భద్రతపై అవగాహన సెషన్లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతదేశ వైవిధ్యమైన వారసత్వాన్ని చాటిచెప్పే సాంప్రదాయ,ఆధునిక ప్రదర్శనలతో కూడిన సాంస్కృతిక కార్యక్రమం ప్రదర్శించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్ఎఫ్సి హైదరాబాద్ ఛైర్మన్,చీఫ్ ఎగ్జిక్యూటివ్ కోమల్ కపూర్,గౌరవ అతిథిగా డాక్టర్ బి.దయాకర్ రావు లు పాల్గొన్నారు.ఏ.ఐ.జి సుచిత్ త్యాగి, కమాండెంట్ రాహుల్ సింగ్ గౌతమ్,డిప్యూటీ కమాండెంట్ జైశంకర్ సింగ్,ఏక్తా సింగ్ ఇతర ప్రముఖులతో పాటు సిఐఎస్ఎఫ్ సీనియర్ అధికారులు హాజరయ్యారు.



# పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ లో ఘనంగా క్రీడోత్సవాలు

కాప్రా,వార్త మిర్రర్,నవంబర్ 24:కీసరలోని పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్లో నవంబర్ 23న గ్రాండ్ తేజస్ క్రీడా ఈవెంట్ ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన నందిని అగసర తన ప్రోత్సాహకరమైన మాటలతో ఉత్సాహాన్ని నింపారు. గార్డ్ ఆఫ్ హానర్ సంప్రదాయ స్వాగతంతో వేడుక ప్రారంభమైంది.జ్యోతి ప్రజ్వలన,స్వాగత గీతాలు అందరిలో ఉత్సాహాన్ని నింపాయి. ఈ ఈవెంట్ 50మీటర్ల రన్నింగ్ రేస్,రిలే రేసులు,ఉత్తేజకరమైన మిక్స్డ్ రిలేతో సహా అథ్లెటిక్ ఈవెంట్ల శ్రేణిని ప్రదర్శించింది.క్రీడా పోటీలతో పాటు,నర్సరీ విద్యార్థులచే పోమ్ పామ్ డ్రిల్,జుంబా డ్రిల్తో సహా వివిధ తరగతుల విద్యార్థులు ఆకట్టుకునే డ్రిల్లు ప్రదర్శించాయి.ఈ కార్యక్రమంలో విద్యార్థుల క్రమశిక్షణ,ఉత్సాహం స్పష్టంగా కనిపించాయి.ఈ సందర్భంగా విద్యార్థుల అకాడమిక్ ప్రతిభను చాటారు.ఏడాది పొడవునా అత్యుత్తమ పనితీరు కనబరిచినందుకు అత్యుత్తమ అకాడమిక్ అచీవర్లకు ప్రత్యేక అవార్డులు అందించారు. విద్యావేత్తల పట్ల వారి అంకితభావం,పాఠశాల విద్యా ఖ్యాతికి వారు చేసిన కృషిని అభినందించారు.బహుమతి పంపిణీ కార్యక్రమం ఉత్సాహభరితంగా జరిగింది.బెస్ట్ అథ్లెట్ అవార్డుల ప్రకటన,రిట్రీట్ ఆఫ్ ది ఫ్లాగ్,జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగిసింది.

